నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
సోమవారం 25, మే 2026 16 పేజీలు





2లో...

## 25 నుండి 30 వరకు నిర్వహించనున్న మహిళా వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

నల్గొండ ప్రతినిధి, ప్రభాతవార్త మే 24




2 లో..

# పంట అవశేషాల దహనంపై.. అవగాహన కల్పించాలి

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) : పంట అవశేషాలు దహనంపై గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించాలని డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం ధాన్యం కొనుగోళ్లపై ఖమ్మం కలెక్టరేట్ నుంచి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, హైదరాబాద్ పౌర సరఫరాల సంస్థ కార్యాలయం నుంచి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎంపీలు, ఎమ్మెల్యే లు ఎమ్మెల్సీ లు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌరసరఫరాల శాఖ కమిషనర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కు కలెక్టర్లు హాజరయ్యారు.**

ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ యాసంగి2026 ధాన్యం కొనుగోళ్లను అనేక సవాళ్ల మధ్య కూడా విజయవంతంగా నిర్వహించి రాష్ట్రానికి మంచి పేరు తీసుకువచ్చిన పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి సంబంధిత శాఖ ఉన్నతాధి కారులకు, జిల్లా కలెక్టర్లకు అభినందనలు తెలిపారు. ఈ ఏడాది దేశంలోనే భారీ స్థాయిలో వరి దిగుబడి వచ్చినప్పటికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్ల కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. గతంలో రైతులకు ధాన్యం చెల్లింపులు నెలల తరబడి పెండింగ్‌లో ఉండి తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యేవని, కానీ ప్రస్తుతం ప్రజా ప్రభుత్వ పాలనలో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో 24 గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో చెల్లింపులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. అదేవిధంగా అర్బన్ డెవలప్మెంట్ ఆల్ ఇండియా లెవెల్ సమావేశాల్లో పాల్గొన్నప్పుడు ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో వరి పొలాల్లో కొయ్యలు కాల్చడంపై

**సన్ ఫ్లవర్ కొనుగోళ్లకు ఏర్పాట్లు చేయాలి**

**మే నెలాఖరు నాటికి ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలి**

**వీడియో కాన్ఫరెన్స్‌లో ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, లక్ష్మణ్ కుమార్**




2 లో..

# ఇక రోళ్ళు పగిలే ఎండలు

- ఇప్పటికే సూర్యాపేట, నల్లగొండ జిల్లాలకు ఆరంజ్ అలర్ట్ ప్రకటన
- నేడు రోహిణి నక్షత్రంలోకి ప్రవేశించనున్న సూర్యుడు
- మరింత పెరగనున్న వడగాల్పులు
- ఒక్కొక్క నక్షత్రం పేరున ఒక్కో కార్తె పేరు నామకరణం
- ప్రమాదకర స్థాయికి చేరుకున్న ఉష్ణోగ్రతలు
- మరో పక్షం రోజులు భగభగ
- అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచనలు
- నేడు రోహిణి కార్తె ప్రారంభం

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

తీవ్ర మంటలు లేపుతున్న వేసవికాలం చివరి అంకానికి వచ్చింది. ఈ ఏడాది ఫిబ్రవరిలోనే ఎండలు ముదిరాయి. ఆ తర్వాత రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతూ వస్తున్నాయి. తీవ్ర ఎండలు, వడగాల్పులతో జనజీవనం స్తంభించిపోయింది. తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. మూడు మాసాలుగా ఎండ వేడిమి తట్టుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఎట్టకేలకు వేసవికాలం చివరి అంకానికి చేరింది. నేటి నుండి రోహిణి కార్తె ప్రారంభం కానుంది. జూన్ 8న రోహిణి కార్తె ముగుస్తుంది. ప్రతి కార్తె 15 రోజులపాటు ఉంటుంది. రోహిణి కార్తె ముగియగానే మృగశిర కార్తె జూన్ 9న ప్రారంభమవుతుంది. రోహిణి కార్తె నేటి నుండి పక్షం రోజులపాటు



2వ పేజీలో..

# ఈ లోపం ఎవరిది

- యాదగిరిగుట్టలో సీఎం పర్యటనలో సమన్వయ లోపం..!
- హెలిప్యాడ్ మార్పుతో అధికారుల్లో గందరగోళం
- సీరియస్ అయిన సీఎం రేవంత్ రెడ్డి..
- లోతైన విచారణకు ఆదేశించిన సీఈఓ కార్యాలయం
- కొనసాగుతున్న విచారణ

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త

యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్టలో శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా చోటుచేసుకున్న సమన్వయ లోపం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. సీఎం హెలికాప్టర్ ముందుగా నిర్ణయించిన హెలిప్యాడ్‌లో కాకుండా మరో హెలిప్యాడ్‌లో ల్యాండ్ కావడంతో అధికారులు, భద్రతా సిబ్బంది, ప్రజాప్రతినిధుల్లో కొంతసేపు గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. అధికారులు రూపొందించిన పర్యటన ప్రణాళిక ప్రకారం సీఎం హెలికాప్టర్ ప్రధాన గుట్ట కింద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌లో దిగాల్సి ఉంది. సీఎం రాక కోసం జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆలయ అధికారులు, భద్రతా సిబ్బంది అక్కడే సిద్ధంగా ఎదురుచూస్తున్నారు. అయితే అనూహ్యంగా సీఎం హెలికాప్టర్ టెంపుల్ సిటీ పరిధిలోని పెద్దగుట్టపై ఉన్న మరో హెలిప్యాడ్‌లో ల్యాండ్ అయ్యింది.

# అవశేషాల దగ్ధంపై అవగాహన కల్పించాలి

మొదటి పేజీ తరువాయి..

విస్తృతంగా చర్చ జరిగిందని అన్నారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో యువతకు రైతులకు పంట పొలాల్లో కోతల అనంతరం కొయ్యలను కాల్చడంపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా కలెక్టర్లు పూర్తిస్థాయిలో గ్రామాల్లో అవగాహన కల్పిస్తూ యాక్షన్ తీసుకోవాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పంట అవశేషాలను పొలాల్లో కాల్చకుండా రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. పంట అవశేషాల దహనం వల్ల వాయు కాలుష్యం పెరగడంతో పాటు అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని పేర్కొన్నారు.ప్రతి గ్రామంలో రాబోయే 15 నుంచి 30 రోజుల పాటు విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అవగాహన కార్యక్రమాల అనంతరం కూడా పంట అవశేషాలను కాల్చితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేయాలని సూచించారు. మంత్రి వర్గ సమావేశంలో సన్‌ఫ్లవర్ పంట కొనుగోలుకు ఆమోదం తెలిపిందని, ఇందుకు అవసరమైన ఏర్పాట్లు వెంటనే చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ మే చివరి నాటికి ధాన్యం కొనుగోలు 100 శాతం పూర్తయ్యేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్థానికంగా ఉండే హమాలీలు, రవాణా సమస్యల పరిష్కారానికి మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పౌరసరఫరాల శాఖ తరపున అవసరమైన ఖర్చులను రీయింబర్స్ మెంట్ చేస్తామని తెలిపారు.100 శాతం పెండింగ్ రైస్ డెలివరీ పూర్తి చేసిన డిఫాల్ట్ రైస్ మిల్లర్ల నుంచి అండర్‌టేకింగ్ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయాలని మంత్రి పేర్కొన్నారు. అకాల వర్షాలకు రైతులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో మొత్తం ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యే వరకు జిల్లా కలెక్టర్లు పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలపై దృష్టి సారించాలని అన్నారు. తప్పా, తాలు కారణాలతో మిల్లర్లు రైతులకు ఇబ్బంది గురి చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు డాటా ఎంట్రీ చేసిన 24 గంటల్లోనే డబ్బులు రైతుల ఖాతాలో జమవుతాయని అన్నారు. ఆదివారం కూడా రైతుల ఖాతాల్లో అవుతున్నాయని ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్రంలో 21 కోట్ల గన్నీలు కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని గన్నీల విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. కని విని ఎరుగని రీతిలో ధాన్యం దిగుబడి రాష్ట్రంలో అయిందని ఇప్పటికే రైతుల ఖాతాల్లో 45 వేల కోట్ల రూపాయలు జమ అయ్యాయని తెలిపారు. రైతులకు మేలు చేసే ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ఈ సందర్భంగా అన్నారు. జిల్లాల్లో ఏదైనా సమస్యలు ఉంటే సివిల్ సప్లై కమిషనర్ తో నేరుగా మాట్లాడాలని, జిల్లా ఇన్చార్జి మంత్రులతో నేరుగా మాట్లాడి వారిని సమన్వయం చేసుకుంటూ సమస్యలను అధిగమించాలని అన్నారు. హమాలీ గోదాములు, రవాణా సమస్యలు ఉంటే సివిల్ సప్లై శాఖ పూర్తి సహకారం అందిస్తుందని అన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్గం సన్‌ఫ్లవర్ కొనుగోలుకు ఆమోదం తెలిపిందని, అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని అన్నారు. చివరి గింజ వరకు పంట కొనుగోలు జరిగేలా చూడాలని, వరి కొయ్యలను కాల్చకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ధాన్యం అధికంగా దిగుబడి అయిందని గోదాముల సామర్థ్యం నిండినట్లయితే రాజన్న సిరిసిల్ల చేనేత గోదాములు ఉపయోగించుకునే విధంగా అనుమతులు ఇవ్వాలని అన్నారు. జిల్లాలలో జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు సమన్వయంతో రానున్న పది రోజులలో పూర్తిస్థాయిలో కొనుగోళ్లు పూర్తి చేయాలని ఏమైనా సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొస్తామని అన్నారు. జిల్లాలో లారీల కొరత, హమాలీల కొరత లేకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు మాట్లాడుతూ మే నెలాఖరి వరకు ధాన్యం కొనుగోలు పూర్తి చేసే విధంగా యాక్షన్ ప్లాన్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. అలాగే రోజువారి రిపోర్టులను ప్రభుత్వానికి అందించాలని వచ్చే వారం కొనుగోలు కేంద్రాలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు కూడా విజయవంతంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్లను అభినందించారు. భారతదేశ చరిత్రలోనే ధాన్యం ఎంత పెద్ద మొత్తంలో రావడం ఇదే మొదటి సారి అని అన్నారు. జిల్లా కలెక్టర్లు సంబంధిత అధికారులు తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించి రబీ 2026 ధాన్యం కొనుగోళ్ళను జిల్లా ఇన్చార్జి మంత్రులను ఉన్నతాధికారుల సమన్వయం తో విజయవంతంగా పూర్తి చేయాలని అన్నారు . ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఉమ్మడి నల్లగొండ జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, జాయింట్ కలెక్టర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇక రోళ్ళు పగిలే ఎండలు

మొదటి పేజీ తరువాయి..

ఉంటున్న నేపథ్యంలో ఇక ఎండలు మరింత తీవ్ర రూపం దాల్చనున్నాయి. ప్రస్తుతం పెరుగుతున్న ఉష్ణోగ్రతలను చూసి ప్రజలు బెంబేలెత్తుతున్న నేపథ్యంలో రోహిణి కార్తె ప్రవేశంతో ఆందోళన చెందుతున్నారు. రోహిణి కార్తె రోళ్ల పగులుతాయని సామెత వాడుకలో ఉంది. ఎండలు ఏ స్థాయిలో ఉంటే ఈ సామెత వాడుకలోకి వచ్చిందో అర్థమవుతుంది. ఇప్పటికే వాతావరణ శాఖ రాష్ట్రంలోని 14 జిల్లాలకు ఆరంజ్ అలర్ట్ ప్రకటించింది. ఈనెల 26 వరకు కుమరం భీమ్ అసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలలో తీవ్ర ఎండలతో పాటు వడగాలుల ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ పేర్కొంది. కొన్నిచోట్ల 46 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. దీంతో ప్రజలు ఎంతో అప్రమత్తంగా ఉంటున్నారు. ఈ క్రమంలో నేటి నుంచి రోహిణి కార్తె ప్రారంభం అవుతుండడంతో ఎండ తీవ్రత పెరిగి ఇబ్బందులు తప్పవని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మరింత అప్రమత్తంగా ఉండాల ని భావిస్తున్నారు. అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటు న్నారు. ఈనెల 26న కేరళకు నైరుతి రుతుపవనాలు తాకుతున్నాయి. తెలుగు రాష్ట్రాలకు నైరుతి రుతుపవనాలు చేరుకునేసరికి జూన్ మొదటి వారం అవుతుంది. మరో 15 రోజుల పాటు ఎండలతోటి తెలుగు రాష్ట్రాల ప్రజలు కుస్తీ పట్టక తప్పదు. ఎండలు అత్యంత తీవ్రంగా ఉండే కాలాన్ని రోహిణి కార్తె అంటారు. సూర్య భగవానుడు రోహిణి నక్షత్రం లోకి ప్రవేశించడంతో ఈ కార్తె మొదలవుతుంది. ఈ నేపథ్యంలో ఉష్ణోగ్రతలు మరింత పెరిగి రోళ్ళు పగిలే ఎండలు కాస్తాయని చెబుతుంటారు. జ్యోతి శాస్త్రం ప్రకారం గ్రహాలకు రాజుగా పరిగణించే సూర్యుడు ప్రతినెల ఒక రాశి నుంచి మరొక రాశిలోకి మారుతుంటాడు. నేడు సూర్యుడు రోహిణి నక్షత్రం లోకి ప్రవేశిస్తాడు. అందుకే దీనిని రోహిణి కార్తిక నామకరణం చేశారు. ఈ 15 రోజులు సూర్య భగవానుడు భగభగ మండిపోతూ ఉంటాడు. వేసవికాలంలో 4 నెలలు వీచే వేడిగాలులు ఒక ఎత్తు కాగా రోహిణి కార్తె లో వీచే గాలులు ఒక ఎత్తుగా చెబుతుంటారు. ఈ కార్తె లో సూర్యుడు తీవ్ర స్థాయికి చేరుకొని తర్వాత మెల్లమెల్లగా తగ్గుతుంటాడు. జ్యోతి శాస్త్రం ప్రకారం నక్షత్రాలు, గ్రహాల ప్రకారం పంచాంగాన్ని రూపొందిస్తారు. జాతకాలను తయారు చేస్తారు. ఈ క్రమంలో సూర్యోదయం కాలానికి ఏ నక్షత్రం దగ్గరగా ఉంటే ఆ రోజు ఆ నక్షత్రం పేరు పెట్టారు. అదేవిధంగా పౌర్ణమి రోజు చంద్రుడికి దగ్గరగా ఏ నక్షత్రం ఉంటే ఆ నెలకు ఆ పేరు నిర్ణయించారు. ఈ నక్షత్రాలను కార్తెలని పిలుస్తారు. సంవత్సరంలో 27 కార్తెలు ఉంటాయి. నక్షత్రాలు కూడా 27. అందుకే ఒక్కొక్క నక్షత్రం పేరు మీద ఒక్కొక్క కార్తె పేరు నామకరణం చేశారు. ఇదంతా జ్యోతి శాస్త్రం ప్రకారం జరిగింది. రోహిణి కార్తె ప్రారంభమున సూర్యోదయం కంటే ముందే నిద్రలేచి స్నానం చేసి సూర్య భగవానుడికి ప్రార్థనలు చేయడంతో మంచి జరుగుతుందని నమ్మకం. జ్యోతి శాస్త్రం ప్రకారం అశ్విని, భరణి, కృత్తిక, రోహిణి, మృగశిర, ఆరుద్ర, పునర్వసు, పుష్యమి, అశ్లేష, మఖ, పుబ్బ, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, విశాఖ, అనురాధ, జేష్ట, మూల, పూర్వాషాడ, ఉత్తరాషాడ, శ్రావణ, ధనిష్ట, శతభిషా, పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర, రేవతి నక్షత్రాలు ఉన్నాయి. వీటి ప్రకారమే కార్తెలు నిర్ణయించారు. జూన్ 9న మృగశిర కార్తె ప్రారంభమై జూన్ 22న ముగుస్తుంది. మృగశిర కార్తెలో వాతావరణం చల్లబడి వర్షాలు కురిసి రైతులు వ్యవసాయ పనులు ప్రారంభిస్తారు. ఇది ఇలా ఉండగా వేసవికాలంలో దేశవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు ప్రమాదకర స్థాయికి చేరుకుంటున్నాయి. ఉష్ణోగ్రతల పెరుగుదల ప్రజల ఆరోగ్యం, వ్యవసాయం, నీటి వనరులు, జీవవైవిధ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. వాతావరణంలో నెలకొంటున్న మార్పుల ఫలితంగానే ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని వాతావరణ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. అటవీ నిర్మూలన, పట్టణీకరణ, అధిక కాంక్రీటీకరణ, వాహన కాలుష్యం, నీటి వనరుల క్షీణత కారణంగా ఉష్ణోగ్రతలు పెరుగు తున్నాయి. రాత్రి సమయాల్లో కూడా ఉష్ణోగ్రతలు ఉంటున్నాయి అంటే ఒకసారి వాతావరణంలో ఎంత మార్పు వస్తుందో అర్థం అవుతుంది. ప్రజల ఆరోగ్యం దెబ్బ తినడంతో పాటు వృద్ధుల పరిస్థితి ఇబ్బందిగా మారింది. వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. నీటి కొరత ఏర్పడటం, తేమశాతం తగ్గటం తో పంటల ఉత్పత్తి కూడా తగ్గుతుంది.

వాతావరణ మార్పు అత్యంత తీవ్రమైన పర్యావరణ సవాళ్లలో ఒకటిగా తయారైంది. 2015 సంవత్సరం నుండి 2026 సంవత్సరం వరకు ఉష్ణోగ్రతలను పరిశీలిస్తే ప్రతి సంవత్సరం పెరుగుతూ వస్తున్నాయి. ప్రపంచ వాతావరణ సంస్థ ఈ విషయాన్ని స్పష్టం చేసింది. ఈ దశాబ్ద కాలం ప్రపంచవ్యాప్తంగా రికార్డు స్థాయిలో అత్యంత వేడి సంవత్సరాలుగా నిలిచాయి. రానున్న సంవత్సరాలలో ఉష్ణోగ్రతలు మరింత పెరుగుతాయని ప్రపంచ వాతావరణ సంస్థ స్పష్టం చేసింది. ఈ సంవత్సరం భారతదేశంలోని ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్ రాష్ట్రాల్లో 46 డిగ్రీల సెల్సియస్ నుండి 48 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

# ఈ లోపం ఎవరిది..

మొదటి పేజీ తరువాయి..

ఈ హెలిప్యాడ్ అసలు నిర్ణయించిన ప్రదేశానికి దాదాపు రెండు కిలోమీటర్ల దూరంలో ఉండటంతో అక్కడ ఒక్కసారిగా అయోమయ పరిస్థితులు ఏర్పడ్డాయి.సీఎం హెలికాప్టర్ మరోచోట దిగిన విషయం తెలిసిన వెంటనే అధికారులు, ప్రజాప్రతినిధులు హుటాహుటిన అక్కడికి చేరుకునేందుకు ప్రయత్నించారు. కొంతసేపు కమ్యూనికేషన్ లోపం కారణంగా ఎవరికీ స్పష్టమైన సమాచారం అందకపోవడంతో భద్రతా వ్యవస్థలోనూ ఆందోళన నెలకొన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా సీఎం పర్యటనల సమయంలో అత్యంత కీలకంగా భావించే ప్రోటోకాల్ అమలు, భద్రతా సమన్వయం, అధికారుల మధ్య సమాచార వ్యవస్థపై ఇప్పుడు ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ఈ ఘటనపై ముఖ్యమంత్రి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం వెలువడుతోంది. ముందస్తుగా ఖరారు చేసిన ల్యాండింగ్ ప్రదేశం ఎందుకు మారింది? పైలట్‌కు వేరే సూచనలు అందాయా? భద్రతా కారణాల వల్ల మార్పు జరిగిందా? లేక అధికారుల మధ్య సమన్వయ లోపమే దీనికి కారణమా? అన్న అంశాలపై ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి సారించినట్లు తెలిసింది.శనివారం సాయంత్రం నుంచే ఈ ఘటనపై అంతర్గత స్థాయిలో విచారణ ప్రారంభమైనట్లు సమాచారం. ఆదివారం ఈ వ్యవహారంపై చీఫ్ సెక్రటరీ, డీజీపీ స్థాయిలో సమగ్ర నివేదిక సమర్పించాలని సీఎం ఆదేశించినట్లు తెలుస్తోంది. జిల్లా యంత్రాంగం, పోలీస్ శాఖ, ఇంటెలిజెన్స్, విమానయాన విభాగం మధ్య జరిగిన కమ్యూనికేషన్‌ను కూడా పరిశీలిస్తున్నట్లు సమాచారం.ఇదిలా ఉండగా, ఒక హెలిప్యాడ్ వద్ద సీఎం కోసం వేచిచూస్తుండగా మరోచోట హెలికాప్టర్ ల్యాండ్ కావడం రాష్ట్రవ్యాప్తంగా చర్చకు దారితీసింది. సోషల్ మీడియా వేదికగా కూడా ఈ ఘటనపై విస్తృత చర్చ జరుగుతోంది. ముఖ్యమంత్రి పర్యటన వంటి అత్యంత ప్రాధాన్యత కలిగిన కార్యక్రమంలో ఇలాంటి లోపం ఎలా జరిగిందనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.ఈ ఘటనలో అసలు తప్పు ఎవరిది? భద్రతా విభాగమా? జిల్లా అధికారులదా? లేక కమ్యూనికేషన్ వ్యవస్థలోనిదా? అన్న అంశాలు విచారణ నివేదికలో తేలనున్నాయి. విచారణ అనంతరం బాధ్యులపై చర్యలు తీసుకునే అవకాశాలు కూడా ఉన్నాయని అధికార వర్గాల్లో చర్చ సాగుతోంది.

# 25 నుండి 30 వరకు నిర్వహించనున్న మహిళా వారోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

## రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

నల్గొండ ప్రతినిధి, ప్రభాతవార్త మే 24




ఈనెల 25 నుండి 30 వరకు నిర్వహించనున్న మహిళా వారోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఆదివారం ఆమె హైదరాబాద్ నుండి మహిళా వారోత్సవం పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహిళల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, మహిళా సంఘాలకు రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నాం. మహిళా వారోత్సవం సందర్భంగా వివో భవనాలు, అంగన్‌వాడీ భవనాల ప్రారంభోత్సవాలు చేపట్టాలని తెలిపారు. సెర్ప్ ద్వారా 300 మంది మహిళలకు రుణాలు అందించనున్నమని, స్త్రీనిధి ద్వారా రూ.20 లక్షల వరకు రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టాలని, మహిళా సంఘాలకు మరింత ఆర్థిక ప్రోత్సాహం అందించాలని అధికారులకు ఆదేశించారు. మహిళా వారోత్సవాన్ని విజయవంతం చేయాలని మంత్రి కోరారు. జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, మెప్మా పిడి శ్రీనివాస్, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు .

## ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

: ఎమ్మెల్యే వేముల





**నార్కట్ పల్లి ప్రభాతవార్త మే 24** చెప్పుడు మాటలు నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని, చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తామని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హామీ ఇచ్చారు. ఆదివారం నార్కెట్‌పల్లి మండలం బాజకుంట గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో ధాన్యం సేకరణ విధానం, రైతులకు అందుతున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం నార్కెట్‌పల్లి మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు అంశంపై అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. కొనుగోలు కేంద్రాల్లో తగిన సౌకర్యాలు కల్పించి, రైతుల నుండి ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన తెలిపారు. ఆయన వెంట సంబంధిత అధికారులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు, రైతులు ఉన్నారు.

## ఉద్దీపన శానిటేషన్ యూనిట్ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం

నార్కట్ పల్లి ప్రభాతవార్త మే 24



ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంను నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన నడింపల్లి శిల్ప మల్లేష్ యాదవ్ ఆదివారం మర్యాద పూర్వకంగా వారి స్వగృహంలో కలిసి, ఈ నెల 27న నార్కట్‌పల్లి పట్టణం లోని జిల్లా పరిషత్ హైస్కూల్ వెనుక భాగంలో నిర్వహించనున్న "ఉద్దీపన శానిటేషన్ యూనిట్" ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఎమ్మెల్యేను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉద్దీపన ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాల గురించి వివరించారు. విద్యార్థులకు విద్యా సహాయం అందించడంతో పాటు మహిళా సంఘాలకు శానిటేషన్ ఉత్పత్తుల తయారీపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడం సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ స్వయం ఉపాధి దిశగా ప్రోత్సహించడం ద్వారా సమాజాభివృద్ధికి తోడ్పడాలని ఉద్దీపన ఫౌండేషన్ కృషి చేస్తోందని నడింపల్లి శిల్ప మల్లేష్ యాదవ్ పేర్కొన్నారు.

## డ్రైనేజీ సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తాం

**నార్కట్ పల్లి ప్రభాతవార్త మే 24** రానున్న వర్షాకాలంని దృష్టిలో ఉంచుకొని వార్డులోని డ్రైనేజీ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు పూర్తి కృషి చేస్తామని నార్కెట్పల్లి గ్రామ సర్పంచ్ జేరిపోతుల భరత్, 13 వ వార్డు సభ్యులు మట్టిపల్లి శ్రీనివాస్ అన్నారు. వార్డులోని డ్రైనేజీలను వారిరువురు స్థానికులతో కలిసి పరిశీలించారు. హమాలివాడలో ఉన్న మురికి కాలువల సమస్యను త్వరితగతిన పరిష్కరించి అక్కడి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని వారన్నారు. ఎంతోకాలంగా ఈ మురికి కాలువల సమస్యతో బాధపడుతున్నామని తమ సమస్యకు పరిష్కారం చూపేందుకు వార్డు సభ్యులు సర్పంచి కలిసి రావడం ఆనందంగా ఉందని వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే వర్షాకాలంలో వ్యక్తిగత పరిశుభ్రతపై శ్రద్ధ వహించాలని, ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా గ్రామపంచాయతీ ఏర్పాటు చేసిన వాహనంలోనే చెత్త వేయాలని, అప్పుడే అంటువ్యాధుల బారిన పడకుండా ఉంటారని, స్వచ్ఛ గ్రామంగా ఏర్పడడానికి ప్రజలు సహకరించాలని కోరారు.



## ప్రమాదంలో మెరిసిన సమయస్ఫూర్తి

### అంబటివాగులో తప్పిన పెద్ద ముప్పు!

**కట్టంగూర్, మే 24, ప్రభాతవార్త,** పండగైనా, సంబర మైనా కాసేపు సంతోషాన్నిచ్చే టపా కాయలు... ఒక్కోసారి ఊహించని ప్రమాదాలకు కారణ మవుతాయి. సరిగ్గా ఇలాంటి ఘటనే కట్టంగూర్ మండల కేంద్రం లోని అంబటి వాగు పరిసరాల్లో చోటు చేసుకుంది. ఎవరో సరదాగా కాల్చిన టపాకా యల నిప్పురవ్వలు కాస్తా, పక్కనే ఉన్న ఎండిన పొలాల్లోకి, చెట్లపైకి ఎగసిపడ్డాయి. ఎండ తీవ్రతకు తోడు గాలి తోడవ్వడంతో క్షణాల వ్యవధిలోనే మంటలు ఉవ్వెత్తున లేచాయి. చూస్తుండగానే పొలాలు, చెట్లు అగ్నికి ఆహుతవు తుండటంతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ప్రమాద తీవ్రతను గుర్తించిన స్థానిక సర్పంచ్ ముక్కాముల శ్యామల శేఖర్ గారు ఏమాత్రం ఆలస్యం చేయలేదు. "సమస్య వచ్చినప్పుడు నిందలు వేయడం కాదు... ప్రాణ నష్టాన్ని, ఆస్తి నష్టాన్ని నివారించడమే ప్రజాప్రతినిధి ప్రథమ కర్తవ్యం.. అన్నట్లుగా ఆయన తక్షణమే స్పందించారు. అగ్నిమాపక సిబ్బంది కోసం వేచి చూస్తూ సమయాన్ని వృధా చేయకుండా, గ్రామ పంచాయతీ వాటర్ ట్యాంకర్‌ను అత్యవసరంగా సంఘటనా స్థలానికి రప్పించారు. తానే స్వయంగా ముందుండి, మంటలు మరింత వ్యాపించకుండా నీటిని చల్లిస్తూ మంటలను అదుపు చేసేందుకు రంగంలోకి దిగారు. సర్పంచ్ చూపిన ఈ చొరవ, ధైర్యాన్ని చూసి వార్డు సభ్యులు మైనం ఉమా అంబేద్కర్, పురకారం శ్రీను గ్రామ ప్రజలు సైతం చేతులు కలిపారు. అందరూ ఒకే తాటిపైకి వచ్చి శ్రమించడంతో మంటలు పూర్తిగా అదుపులోకి వచ్చాయి. రైతులకు చేతికొచ్చిన పంటలు, ప్రకృతి సంపద అయిన చెట్లు బూడిద పాలు కాకుండా, సకాలంలో స్పందించి పెద్ద ముప్పును తప్పించిన సర్పంచ్ ముక్కాముల శ్యామల శేఖర్, వార్డు సభ్యులు మైనం ఉమా అంబేద్కర్, పురకారం శ్రీనుల మానవీయ కోణం, సమయస్ఫూర్తిపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సంఘటనతోనైనా ప్రజలు టపాకాయలు కాల్చేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి ప్రమాదాలకు తావివ్వకూడదని గ్రామ పెద్దలు కోరారు.





# నేరాలు-దారుణాలు

## అనారోగ్య సమస్యలతో వివాహిత ఆత్మహత్య

**హుజూర్ నగర్ క్రైమ్, మే24, ప్రభాతవార్త:**



అనారోగ్య సమస్యలతో జీవితంపై విరక్తి చెంది వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మాధవరాయినిగూడెం కాలనీ లోని దివ్వెల మహాలక్ష్మి (51) గత కొంతకాలం గా బీపీ షుగర్ ,నిద్రలేమి తో పాటు ఇతర అనారోగ్య కారణాల తో ఇబ్బందిపడుతూ ఉంది. ఇటీవల కోదాడ ఖమ్మం ఆసుపత్రుల్లో చికిత్స చేయించు కున్నప్పటికీ ఆమె ఆరోగ్యం కుదుటపడకపోవటంతో తీవ్రమనోవేదనకు గురై ఇంట్లో అందరూ నిద్ర పోయిన తరువాత ఇంటికి సమీపంలో ఉన్న వ్యవసాయ బావి లో దూకి ఆత్మహత్య చేసుకున్నది. తెల్లవారుజామున నిద్ర లేచి న భర్త దివ్వెల రవి జనార్ధన్ కి ఇంట్లో భార్య మహాలక్ష్మి కనపడకపోవడంతో గ్రామస్తుల సహాయంతో కాలనీలోని అన్నీ వీధులు వ్యవసాయ బావుల వద్ద వెతుకుతుండగా సమీపంలోని వ్యవసాయ బావి లో శవమై కన్పించింది. మృతురాలి భర్త అయిన దివ్వెల రవి జనార్ధన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చలికంటి నరేష్ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

నాగారం మే 24 ప్రభాత వార్త





బైక్ అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న కల్వర్టుకు ఢీకొని మృతి చెందిన సంఘటన సూర్యాపేట జిల్లా నాగారం మండలం కేంద్రంలో చోటు చేసుకుంది వివరాలకు వెళితే గంగిడి విష్ణు( 21) గ్రామం గన్నారం మండలం రాయపర్తి వరంగల్ జిల్లా వాసి మరియు గంగారబోయిన అరవింద్ (20) గోపాలపురం గ్రామం మండలం మహబూబాద్ చెందిన యువకులు స్నేహ కోళ్ల ఫారం లో సూపర్వైజర్లుగా విధులు నిర్వహిస్తున్నారు అయితే రాత్రి 11 గంటల సమయంలో ఇరువురు వ్యక్తులు తమ బైక్ గ్ణి 06 య 4909 పై నాగారం మండలం లక్ష్మాపురం గ్రామ శివారులోని కోళ్ల ఫారం కి వెళ్లి తిరిగి తిరుమలగిరి వస్తుండగా గోపాలపురం గ్రామ శివారు వద్దకు రాగానే వారు నడిపే బైకు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న కల్వర్టుకు ఢీకొట్టడంతో రోడ్డు పక్కన పడిపోయారు వెంటనే అటుగా వెళుతున్న వారు 108 అంబులెన్స్ లో సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తెల్లవారుజామున ఇద్దరు యువకులు మరణించారు విషయం తెలుసుకున్న బ్రాంచ్ మేనేజర్ జిల్లెల్ల క్రాంతి రెడ్డి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చి తెలిపారు.

## పర్యావరణాన్ని కాపాడుకుందాం భూమాతను రక్షించుకుందాం.

**గోవిందరావుపేట ప్రభాతవార్త** గోవిందరావుపేట, తాడ్వాయి మండలల పరిధిలోని ఉన్న గ్రామాలు వరి కోతలు ముగిసిన తర్వాత పొలాల్లో రైతులు మిగిలిపోయే వరి కొయ్యలను, గడ్డిని దహనం చేయడం వల్ల భూమికి, పర్యా వరణానికి తీవ్ర నష్టం వాటిల్లు తుందని పసర సీఐ దయాకర్ హెచ్చరించారు. ఆదివారం పసర పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నత్రజని, భాస్వరం తగ్గిపోయి భూసారం దెబ్బతింటుందని సి. ఐ. తెలిపారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**చిలుకూరు మే 24, ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002 2003 సంవత్సరంలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆదివారం హై స్కూల్ ఆవరణలో గేట్ టు గేదర్ ప్రోగ్రామ్ ఘనంగా నిర్వహించారు, విద్యార్థులకు చదువు చెప్పిన ఉపాధ్యాయులకు ఘనంగా సత్కరించారు, విద్యార్థినీ విద్యార్థులు అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు, ఈ కార్యక్రమంలో పట్వా నాగరాజ్, అమర గాని ప్రభాకర్, సుల్తాని వీరయ్య, కనకదుర్గ, కాలతిరిపిసైదులు, సునీత,సంధ్య, దేవి, నాగమణి, రచ్చన్య పాల్గొన్నారు.

## నాయకుల సంతాపం

**నడిగూడెం ,మే 24, ప్రభాతవార్త:**

మండలంలోని రత్నవరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుపులేటి విష్ణువర్ధన్ ఖమ్మంలో ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆయన మృతికి పలువురు కాంగ్రెస్ నాయకులు సంతాపం ప్రకటించారు. ఆయన మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని మాజీ సింగల్ చైర్మన్ పగడాల ప్రభాకర్ రెడ్డి, పసుపులేటి వినయ్ వర్ధన్, వినయ్ వర్ధన్ రెడ్డి, పగడాల పద్మా ప్రభాకర్ రెడ్డి, మెలుగూరి గురవయ్య స్థానిక సర్పంచ్ దాట్ల నాగేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ జొన్నలగడ్డ వీర గోవిందు, బి ఆర్ ఎస్ నాయకులు పోలంపల్లి వీరబాబు, వెంకన్న, రవి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, ఏనుగుల వీరాంజనే యులు అన్నారు. మృతుడి పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం...

### ఆరుగురికి తీవ్ర గాయాలు..



**కోదాడ, మే 24, ప్రభాతవార్త:**

పట్టణ పరిధిలోని జాతీయ రహదారి65పై శనివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కాకినాడ నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న యోలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ముందు వెళ్తున్న లారీని వెనుక నుండి బలంగా ఢీకొట్టింది. ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 36 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం.ఈ ప్రమాదంలో ఆరుగురు ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. బస్సు డ్రైవర్ నిద్రమత్తే ప్రమాదానికి ప్రధాన కారణమని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఈ ప్రమాదంలో బస్సు ముందు భాగం పూర్తిగా దెబ్బతింది. ఒక్కసారిగా పెద్ద శబ్దం రావడంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. ప్రమాద సమాచారం అందుకున్న పట్టణ సీఐ శివశంకర్ నాయక్ తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని 108 అంబులెన్స్‌లో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ ఘటనతో కొంతసేపు జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పోలీసులు క్రేన్ సహాయంతో ప్రమాదానికి గురైన వాహనాలు పక్కకు తొలగించి ట్రాఫిక్ ను పునరుద్ధరించారు.

## గురువులకు ఘన సన్మానం

**నడిగూడెం, మే 24, ప్రభాతవార్త:**

మండలంలోని తెల్లబెల్లి ఉన్నత పాఠశాలలో 200405 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. 21 సంవత్సరాల తర్వాత ఒకచోట కలుసుకొని గత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఒకరినొకరు పలకరించుకొని యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. చదువు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. తమ వద్ద చదువు నేర్చుకున్న విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగడం సంతోషంగా ఉందని గురువులు అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డి, జగన్ మోహన్ , శేఖర్,ఉపాధ్యాయులు రమాదేవి,లింగారెడ్డి, జాని, జానయ్య, జానకి రాములు, సత్తార్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## రామయ్య మృతి సిపిఐ పార్టీకి తీరని లోటు



**చిలుకూరు మే 24, ప్రభాతవార్త :**

చిలుకూరు మండలంలోని పోలేని గూడెం కి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు మొగిలిచ ర్లరామయ్య వడదెబ్బతో అకాలంగా మృతి చెందాడు, రామయ్య మృతి సిపిఐ పార్టీకి తీరని లోటని సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు, ఆదివారం రామయ్య భౌతిక్ గాయాన్ని సందర్శించి ఎర్ర జెండా కప్పి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా రామయ్య పోలేని గూడెంలో సిపిఐ పార్టీకి చేసిన సేవలు మరువలేనివి అన్నారు, నివాళులర్పించిన వారిలో సిపిఐ శాఖ కార్యదర్శి బాదే నరసయ్య, వివిధ నాయకులు తదితరులు ఉన్నారు.

## ప్రజానాట్యమండలి రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

**చిలుకూరు మే 24, ప్రభాతవార్త :**



హైదరాబాదులో ఈనెల 25, 26వ తేదీలలో నిర్వహించే ప్రజానాట్యమండలి రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ప్రజానాట్యమండలి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు దొంతగాని సత్యనారాయణ కోరారు, ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అర్హులైన కళాకారులు అందరికీ తక్షణమే పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు, జిల్లావ్యాప్తంగా ఉన్న కళాకారులు అధిక సంఖ్యలో హైదరాబాద్ బహిరంగ సభకు తరలివచ్చి ఈ సభలను జయప్రదం చేయాలన్నారు, ఈ సమావేశంలో సంఘ నాయకులు ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై రైతు చైతన్య యాత్ర




**నడిగూడెం, మే 24, ప్రభాతవార్త:**

మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి రైతు తమకున్న వ్యవసాయ భూమిలో కుటుంబ ఆరోగ్య అవసరాల నిమిత్తం ఒక అర ఎకరంలో ప్రకృతి వ్యవసాయం చేయాలని సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మెలుగూరి గోపయ్య తెలిపారు. ఆదివారం కేశ్వాపురం, కవిరివిరాల, వెంకటరాంపురం గ్రామాలలో సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం పై రైతు చైతన్య యాత్రలో మాట్లాడారు. గత 65 ఏళ్లుగా చేస్తున్న రసాయన వ్యవసాయం తో భూసారం దెబ్బతిన్నదన్నారు. భూసారం పెరగాలంటే ఇప్పటి నుండే ప్రతి రైతు నేలకు పచ్చపుల పెంట, చెరువు మట్టి తోలుకోవాలన్నారు. తొలకరి వర్షాలు కురవగానే జీలుగ, పిల్లి పెసర, జనుము లాంటి పచ్చి రొట్ట పంటలను సాగుచేసుకోవాలన్నారు. వరి కొయ్యకాలకు కొందరు రైతులు తెలియక నిప్పంటిస్తున్నారన్నారు. దీంతో నేలలో వంటకు, నేలకు మేలు చేసే సూక్ష్మ జీవులు చనిపోతాయన్నారు. దీంతో భూసారం దెబ్బతింటుందన్నారు.నేల ఆరోగ్యమే పంట అని పంట ఆరోగ్యమే మన ఆరోగ్యమన్నారు. ప్రతి రైతు సహజ సిద్ధ వ్యవసాయం పై మొగ్గు చూపాలన్నారు. చీడ పీడల నివారణకు ఇప్పటి నుండే వేప కాయలను సేకరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు గోసుల రాజేష్, మారోజు పార్వతమ్మ, రైతులు, గుజ్జర్లపూడి అర్జున రావు, చిత్తలూరి శ్రీనివాస్, నక్క చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.






## క్రీడాకారులకు టీ షర్టు ల పంపిణీ

**నడిగూడెం, మే 24, ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన నడిగూడెంలో వేసవి క్రీడా శిబిరం నిర్వహిస్తున్న నేపథ్యంలో దాత ముందుకు వచ్చి క్రీడాకారులకు టీ షర్టులను అందజేశారు. దున్న లింగయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు వార్డు సభ్యుడు దున్న శ్రీకాంత్ 50 టీ షర్ట్ లను కబడ్డీ క్రీడాకారులకు ఆదివారం అందజేశారు. సర్పంచ్ దున్న శ్రీనివాస్ క్రీడాకారులకు టీ షర్ట్ లను పంపిణీ చేశారు. విద్యార్థులు వేసవి క్రీడా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మిరాజోద్దీన్, ఇంతియాజ్, రమేష్, కరుణాకర్, మల్లీ, అజయ్, సందీప్, ఆకాష్, శేకిల్, సురేష్, వ్యాయామ ఉపాధ్యాయుడు పల్లపు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. దాతను అభినందించారు.

## విశ్రాంత ఉద్యోగుల సంతాపం

**నడిగూడెం, మే 24, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నడిగూడెం మండల శాఖ సీనియర్ సభ్యులు విశ్రాంత ఉపాధ్యాయులు చల్లా విశ్వనాథం మృతి పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నడిగూడెం మండల శాఖ సంతాపం ప్రకటించారు. మండలంలోని కాగిత రామచంద్రపురం గ్రామంలో విశ్వనాథం మృతి చెందగా మృతుడి పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. విశ్వనాథం మరణం విశ్రాంత ఉద్యోగుల సంఘానికి తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు ఎండి ఖలీల్ అహ్మద్, గౌరవ అధ్యక్షులు బండారు నాగేశ్వరరావు, అసోసియేట్ అధ్యక్షులు అలుగుబల్లి అప్పారెడ్డి, సీనియర్ సభ్యులు జి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**నడిగూడెం, మే 24, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006 2007 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. చిన్ననాటి మిత్రులందరు ఒక చోట చేరి తమ గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగాలు, వివిధ రంగాలలో స్థిరపడిన వారంతా 20 ఏళ్ల తర్వాత కలుసుకోవటం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు శాలువాలు తో సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. తమ వద్ద చదువు నేర్చుకున్న విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగడం పదిమందికి సహాయపడటం ఎంతో సంతోషంగా ఉందని గురువులు అన్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధితులకు ఆత్మీయుల ఆపన్న హస్తం

త్రిపురారం,మే 24. ప్రభాతవార్త:.

ఆపదలో ఉన్న ఆత్మీయులకు మీకు మేమున్నామంటూ భరోసానిస్తూ ఆపన్న హ స్తమందించి ఆదుకొని మానవీయ విలువలకు పెద్దపీట వేశారు. వివరాల్లోకెళితే మండల కేంద్రానికి చెందిన బైరం పెద్ద బిక్షం, ఆయన భార్య లక్ష్మమ్మ పగడాల ప్రకాష్ లు గత నెలలో గ్రామ శివారు లో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి పెద్ద బిక్షం మృతి చెందడంతో పా టు ఆయన భార్య తలకు, ప్రకాష్ కాలుకు తీవ్రగాయాలవడంతో చికిత్స పొందుతున్నారు. కుటుంబానికి అండగా ఉన్న ప్రకాష్ ప్రమాదంలో కాలు పోగొట్టుకోవడం లక్ష్మమ్మ శస్త్ర చికిత్స చేసుకొని కోలు కుంటున్నందున వారిని ఆదుకునేందుకు ఆత్మీయ బంధువులు, ఆత్మీయ మిత్రులు తమ వంతు సహాయంగా 4 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని బాధితులకు



అందజేసి తమ ఉదారత్వాన్ని చాటుకున్నారు. మానవ విలువలు మరుగున పడుతున్న ప్రస్తుత తరు ణంలో మానవత్వం పరిమళించేలా ఇలాంటి చేయూతను అందించడం అభినందనీయమని వారికి ప్రత్యేక ధన్యవాదాలు బాధితులు తెలిపారు




## బాధిత కుటుంబానికి పరామర్శ

త్రిపురారం,24. ప్రభాతవార్త:.



మండలంలోని కంపాలపల్లి గ్రామానికి చెందిన బారాస గ్రామ శాఖ అధ్యక్షులు బొల్లెం పల్లి దశరథ ఇటీవల మృతి చెందారు. రాష్ట్ర ట్రై కార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రాం చందర్ నాయక్ ఆది వారం బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తూ కుటుంబ సభ్యులనుమనో ధైర్యం కల్పించారు.దశరథ మృతి పార్టీకి తీరని బాధిత కుటుంబానికి పార్టీ పరంగా అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. ఆయన వెంట నాయకులు దస్తగిరి, ఎల్లక్షన్ రావు, పాపకంటి గిరి తదితరులు న్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

గుర్రంపోడు, మే 24, ప్రభాతవార్త:

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని మోసంగి సర్పంచ్ పిల్లి ఉమారాణి అభినయ్ యాదవ్ అన్నారు. ఆదివారం మొసంగి గ్రామంలో గ్రామ సర్పంచ్ పిల్లి ఉమారాణి అభినయ్ సౌజన్యంతోఉచిత యోగ శిక్షణ శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా యోగా గురువు సింగం ప్రవీణ్ యాదవ్ మాట్లాడుతూ గ్రామాల్లో యువత సన్మార్గంలో నడవాలని యువత చైతన్యవంతమై యోగా మరియు చదువుతో పాటు రోజువారీగా అలవర్చుకున్నట్లైతే ఆరోగ్యంతో పాటు చదువులో కూడా మెరుగుపరడానికి దోహదపడుతుందని మరియు యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రమశిక్షణగా తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఇలాంటి కార్యక్రమాలను చేపడుతున్న గ్రామ సర్పంచ్ కు కృతజ్ఞతలు



తెలుపడం జరిగింది . ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు విద్యార్థిని విద్యార్థులు గ్రామ పెద్దలు యువకులు , పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జీవో 1016, 559లను పటిష్టంగా అమలు చేయాలి

**జీఎంపిఎస్ జిల్లా అధ్యక్షుడు మద్దెపురం రాజు**

గుండాల, మే 24 ప్రభాతవార్త:

గొర్రెలు, మేకల పెంపకందారుల హక్కుల పరిరక్షణ కోసం పోరాడి సాధించుకున్న జీవో నంబర్లు 1016, 559లను రాష్ట్ర ప్రభుత్వం కచ్చితంగా అమలు చేయాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు మద్దెపురం రాజు డిమాండ్ చేశారు. ఆదివారం గుండాల మండలం మరిపడిగ గ్రామంలో లింగంపల్లి మహేష్ అధ్యక్షతన నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.జీఎం పి ఎస్ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకల పెంపకందారులు ఎన్నో సంవత్సరాలుగా పోరాటాలు నిర్వహించి ఈ జీవోలను సాధించుకున్నారని తెలిపారు. 1996 జూలై 9న జారీ చేసిన జీవో 559 ప్రకారం ప్రభుత్వ బంచరాయి, పోరంబోకు, శిఖం భూములు, గుట్టల వెంట గొర్రెలు, మేకలను మేపుకునే హక్కు ఉందన్నారు. అయితే ప్రభుత్వం ఈ జీవోలను సమర్థంగా అమలు చేయకపోవడంతో ప్రభుత్వ భూములను గ్రామ పెత్తందార్లు ఆక్రమించి జీవాల మేతకు ఆటంకం కలిగిస్తున్నారని ఆరోపించారు. అలాగే 1997 ఆగస్టు 1న విడుదలైన జీవో 1016 ప్రకారం చెరువులు, కుంటల



పరిసరాల్లో ఉన్న తుమ్మమండ ప్రాంతాల్లో కూడా మేతకు అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. ఈ జీవోలను కచ్చితంగా అమలు చేసేలా మండల తహసీల్దార్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతిని కోరారు. ఈ సమావేశంలో లింగంపల్లి పరుశరాములు, యండి యాకుబ్, ఉడుత నర్సింహులు, బొంగు రమేష్, కొండెబోయిన రాజు, కొండెబోయిన వెంకటేష్, జెటంగి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి సెంటర్లో భారీగా మంటలు

ఆత్మకూరు ఎం మే 24 ప్రభాత వార్త ,



ఆత్మకూర్ ఎం మండలంలో సింగారం గ్రామపంచాయతీ మధిర కాల్వపల్లి గ్రామ శివారులో ఐకెపి సెంటర్లో 30 కుప్పలు బోసిన ఇంతవరకు కొనుగోలు చేయకపోవడంతో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మెరుపులు కింద పడడంతో మంటలు చెలరేయడంతో తగులుకుంట వచ్చి ఐకెపి సెంటర్కు రావడంత ఫైర్ ఇంజన్ సహాయంతో మంటలు ఆర్పడం జరిగిందని రైతులు ఊపిరి పీల్చుకున్నారు. కరెంట్ తీగలు గాలికి ఒకదానికొకటి అల్లుకొని మెరుగులు పడి నేలపై చెల్లడంతో చిన్నచిన్నగా మంటలు రేగి ఒక్కసారిగా భారీ ఎత్తున మంటలు ఎగిసిపడడంతో దిక్కుతోచక ఉన్న రైతులు మోగాకుల మట్టలతో చల్లారిపోయిన ఆగకపోవడంతో ఫైర్ ఇంజన్ సాయంతో పెద్ద ప్రమాదం తప్పిందని రైతులు ఊపిరి పిలుచుకున్నారు. ఇప్పటికైనా వడ్ల కొనుగోలు వెంటనే చేయాలని ప్రభుత్వాన్ని రైతులు కోరుతున్నారు

## ఆర్థిక సహాయం అందజేత

చౌటుప్పల్, మే 24 ప్రభాతవార్త:



పట్టణంలోని రాజీవ్ స్మారక ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని పలువురు లబ్ధిదారులకు ఆదివారం ఆర్థిక సహాయం అందజేసినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రావుల మాధవ రెడ్డి సహకారంతో మండలంలోని నేలపట్ల గ్రామానికి చెందిన పాలమాకుల యాదయ్య కు రూ. 15 వేలు, తంగడపల్లి గ్రామానికి చెందిన ఊదరి కృష్ణయ్యకు రూ. 15వేలు, చౌటుప్పల్ పట్టణానికి చెందిన కిషన్ చారి కుటుంబానికి రూ. 10 వేలు మార్కెట్ చైర్మన్ వెంకటయ్య ట్రస్ట్ కార్యదర్శి ఎంఏ ఖయ్యూం తో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాలమాకుల నర్సింహ, గుండు మల్లయ్య, కోడెం రాములు, దుర్గం శ్రీనివాస్, తడక ఆంజనేయులు, ఊట్కూరు వెంకటప్ప, బత్తుల లింగస్వామి, బిజ్జ బుచ్చయ్య, ఊదరి సురేష్, ఊదరి రాంచంద్రి, బెవద లింగస్వామి, దాసరి చంద్రయ్య, మన్సూర్, సొహైల్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

రాజాపేట, మే 24 ప్రభాతవార్త



రాజాపేట మండలం బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2009 2010 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. 16 సంవత్సరాల అనంతరం ఒకే వేదికపై కలుసుకున్న పూర్వ విద్యార్థులు పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. "స్నేహితుడిగా జీవించు – స్నేహితుడని గర్వించు" అనే నినాదంతో నిర్వహించిన ఈ గెట్ టుగెదర్ పార్టీలో స్నేహబంధాలు మరింత బలపడ్డాయి. పూర్వ విద్యార్థులు తమ ఉపాధ్యాయులను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల రోజుల అనుభవాలను పంచుకుంటూ సాంస్కృతిక కార్యక్రమాలు, సరదా కార్యక్రమాలు నిర్వహించారు. 16 ఏళ్ల స్నేహబంధాన్ని సెలబ్రేట్ చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని పాల్గొన్న వారు తెలిపారు.

## ధర్మోజిగూడెం లో వృద్ధురాలి అనుమానాస్పద మృతి

చౌటుప్పల్, మే 24 24 ప్రభాత వార్త ,



ధర్మోజిగూడెం గ్రామంలో ఓ వృద్ధురాలు అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు చౌటుప్పల్ ఇన్‌స్పెక్టర్ జి మన్మథ కుమార్ తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం... విశాఖపట్నం ప్రాంతానికి చెందిన కృష్ణవేణి (60) అనే వృద్ధురాలు గత మూడేళ్లుగా ధర్మోజిగూడెం గ్రామంలోని నల్ల సత్తిరెడ్డి ఇంట్లో అద్దెకు ఉంటోంది. ఆమె గ్రామంలో భిక్షాటన చేసుకుంటూ జీవనం సాగిస్తోంది. ఈ క్రమంలో ఆదివారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఇంటి యజమాని సత్తిరెడ్డి అటువైపుగా వెళ్తూ చూడగా కృష్ణవేణి ఇంటి గడప వద్ద పడిపోయి ఉంది. గమనించిన ఆయన ఆమెను లేపేందుకు ప్రయత్నించగా, అప్పటికే ఆమె మృతి చెంది ఉన్నట్లు గుర్తించారు. వెంటనే ఈ విషయాన్ని పోలీసులకు సమాచారం అందించారు. ఇంటి యజమాని నల్ల సత్తిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు చౌటుప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లుగా ఇన్‌స్పెక్టర్ మన్మథ కుమార్ పేర్కొన్నారు.

# పాఠశాల రోజులను నెమరువేసుకున్న పూర్వ విద్యార్థులు



ఘనంగా ముగిసిన ఆత్మీయ సమ్మేళనం

**మర్రిగూడ,మే24,ప్రభాతవార్త:**

కాలం ఎంత వేగంగా పరిగెత్తినా,జీవితంలో ఎన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించినా బాల్యపు జ్ఞాపకాలు,చదువుకున్న పాఠశాల రోజులు ఎప్పటికీ మరువలేనివని నిరూపించింది మర్రిగూడ మండలంలోని శివన్నగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఆదివారం నాడు పాఠశాలలో జరిగిన 2009-10 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం. కార్యక్రమం ఎంతో ఘనంగా,భావోద్వేగాల మధ్య జరిగింది.దాదాపు పదహారేళ్ల తర్వాత సహచర విద్యార్థులు ఒకరినొకరు కలుసుకోవడంతో పాఠశాల ఆవరణమంతా కోలాహలంగా మారింది. ఉదయం 10గంటలకే మొదలైన ఈ కార్యక్రమం లో తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు.తమ జీవితాలకు దిశానిర్దేశం చేసిన ఉపాధ్యాయుల పాదాలకు నమస్కరించి, వారి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ సందర్భంగా నాటి గురువులు మాట్లాడుతూ తాము చదువు చెప్పిన విద్యార్థులు ఈరోజు సమాజంలో వివిధ రంగాల్లో స్థిరపడటం వారిని అలా చూడటం ఎంతో గర్వంగా ఉందన్నారు. చదువుకునే రోజుల్లో క్లాస్ రూమ్‌లో కూర్చున్న సీట్లలోనే మళ్లీ కూర్చొని నాటి జ్ఞాపకాలను, చేసిన అల్లరిని అందరూ నెమరువేసుకున్నారు. చాలాకాలం తర్వాత కలుసుకో వడంతో యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటూ,సెల్ఫీలు దిగుతూ సందడి చేశారు.మధ్యాహ్నం అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేసిన అనంతరం,సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.ఆటపాటలతో సాగిన ఈ సమ్మేళనం,బరువెక్కిన హృదయాలతో ఒకరికొకరు వీడ్కోలు చెప్పుకోవడంతో ముగిసింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపాల్,రామకృష్ణ,ఆనంద్ ప్రసాద్,ప్రమోద్,నర్సింహ,శ్రీదేవి,స్వప్న,అన్నపూర్ణ, పూర్వవిద్యార్థులు కుక్కల వెంకటేష్,మెండే రమేష్,మంజుల,నాగరాజు,సుధాకర్,శంకర్,మహేందర్,సోని,రజిని,పరమేశ్వరి,రేవతి, సంతు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉచిత మెగా వైద్య శిబిరం



**మునుగోడు,మే24,ప్రభాతవార్త:**

మునుగోడు మండలం పలివెల గ్రామంలో నల్గొండ తులసి హాస్పిటల్ చైర్మన్ మాలే సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఆదివారంఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.సుమారు 232 మంది గ్రామ ప్రజలు పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు.ఈ సందర్భంగా వైద్య నిపుణుల బృందం ప్రజలకు రక్తపోటు,షుగర్,గుండె సంబంధిత సమస్యలు,థైరాయిడ్,కీళ్ల నొప్పులు,శ్వాసకోశ వ్యాధులు తదితర అన్నిరకాల వైద్య పరీక్షలు నిర్వహించారు.అవసరమైన వారికి వైద్య సలహాలు ఇవ్వడంతో పాటు ఉచితంగా మందులు కూడా పంపిణీ చేశారు.గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో తులసి హాస్పిటల్ నిర్వహించిన ఈ శిబిరం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారింది.గ్రామ ప్రజలు మాట్లాడుతూ ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు గ్రామాల్లో నిర్వహించడం ద్వారా పేద,మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు.వైద్య సేవలు అందించడంలో తులసి హాస్పిటల్ మేనేజ్మెంట్ చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,ప్రజాప్రతినిధులు,యువకులు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి వైద్య బృందం ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ జాగ్రత్తలు సూచించారు.గ్రామ ప్రజలు మాలే సంతోష్‌రెడ్డికి,తులసి హాస్పిటల్ వైద్య బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకట్, డాక్టర్ సురేష్,తోట నరసింహాచారి,పలివెల సర్పంచ్ గజ్జల ధనలక్ష్మి బాలరాజు,ఉపసర్పంచ్ చెరుకు సునిత సైదులు,వార్డు మెంబర్లు,అనగంటి కృష్ణ,బత్తుల శేఖర్,నాతి రాము,బత్తుల వెంకన్న,మాజీ ఉప సర్పంచ్ జాల వెంకట్‌రెడ్డి,తులసి హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ ఎరుకొండ నాగరాజు,గ్రామ ప్రజలు

# ఐకెపి కేంద్రంలో రైతులకు న్యాయం చేయాలి



**కొండమల్లేపల్లి,మే24,ప్రభాతవార్త:**

ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో పూర్తిగా ధాన్యం సేకరణ జరగటంలేదని,వరి సేకరణలో రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని సర్పంచ్ లక్ష్మి అన్నారు.మండల కేంద్రంలోని వద్దా గ్రామపంచాయతీ పరిధిలో గత 20 రోజుల క్రితం ఏర్పాటు చేసిన ఐకెపి కేంద్రంలో తమ వరి ధాన్యానికి సరైనమద్దతు ధర అందించడంలేదని,కొనుగోలులో సక్రమంగా నిర్వహించడంలేదని ఆదివారం రైతులు ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేయాలని,తరుగు పేరుతో ఇబ్బందులకు గురి చేయవద్దని,గిట్టుబాటు ధర కల్పించాలని అన్నారు.అదేవిదంగా ధాన్యం కొనుగోలులోజాప్యం చేయవద్దని అధికారులను కోరారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ అన్‌జా జీవన్,వార్డు మెంబర్లు నేనావత్ జీవన్, [illegible], రాంకోటి, [illegible] జైపాల్,దేవులాల్,శ్రీను,దీపులాల్,తదితరులు పాల్గొన్నారు.

# రెండు ద్విచక్ర వాహనాల ఢీ: ఇద్దరు మృతి ఒకరికి తీవ్ర గాయాలు







**మునగాల, మే 24, ప్రభాతవార్త**

:రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొట్టిన సంఘటనలో ఇద్దరు మృతి చెందగా ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన బరాకతి గూడెంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలోని సర్వీస్ రోడ్లో రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనంపై ఉన్నటువంటి బారాకత్ గూడానికి చెందిన నారగాని వెంకట్ అక్కడికక్కడే మృతి చెందాడు. మరో ద్విచక్ర వాహనంపై ఉన్న ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలైనట్లు వారి లో పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. అరో ద్విచక్ర వాహనం పైన ఉన్నటువంటి బేతవోలు గ్రామానికి చెందిన బత్తిని మణికంఠ మృతి చెందినట్లు తెలిసింది. ఒకరి పరిస్థితి విషమంగా ఉండగా మరొక స్వల్పంగా గాయాలపాలైనట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏ ఎస్ ఐ రత్నం తెలిపారు.




## వడదెబ్బతో వ్యక్తి మృతి...

**.. కోదాడ, మే 24, ప్రభాతవార్త :**

వడదెబ్బతో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం పట్టణంలో చోటుచేసుకుంది సీఐ శివశంకర్ తెలిపిన వివరాల ప్రకారం గాంధీ నగర్ కు చెందిన పెయింటర్ ఏర్పుల శివ (40) శనివారం పనికి వెళ్లి వచ్చిన తర్వాత ఆయాస పడుతూ నిద్రించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారన్నారు. ఆదివారం ఉదయం శివ మృతి చెందినట్లు తెలిపారు. మృతుని తల్లి ఏర్పుల రత్తమ్మ ఫిర్యాదు మేరకు కేసునమోదుచేసుకునిదర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వడదెబ్బతో మహిళ మృతి.

**ఆలేరు మే 24 ప్రభాతవార్త :**



వడదెబ్బతో మహిళ మృతి చెందిన సంఘటన శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఆలేరు పట్టణం న్యూ శాంతినగర్ ( బుడగ జంగాల కాలనీలో ) జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం వానరాశి రత్నమ్మ అనే మహిళ శనివారం తీవ్రమైన ఎండ తాళలేక వాంతులు విరోచనాలు కావడంతో తీవ్ర అస్తవస్థకు గురైంది. శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత రత్నమ్మ మరణించింది. మృతురాలి కుటుంబానికి ప్రభుత్వం వెంటనే సహాయం అందించి ఆదుకోవాలని బుడగ జంగాల నాయకులు పడతం వెంకటేష్, తూర్పాటి యాదగిరి, మోతే లాల్, మూతే వెంకటయ్య, పడతం యాదగిరి, మూత నరసయ్య లు కోరారు

## వడదెబ్బకు వ్యక్తి మృతి

**రాజాపేట, మే 24 ప్రభాతవార్త**



వడదెబ్బకు గురై రాజాపేట మండలం బొందుగుల గ్రామానికి చెందిన కూలి గోపగాని శ్రీధర్ (38) ఆదివారం మృతి చెందాడు. కూలి పనికివెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో అకస్మాత్తుగా స్పృహ కోల్పోవడంతో చికిత్స నిమిత్తం భువనగిరి ఆసుపత్రికి తరలించగా శ్రీధర్ మరణించినట్లు సర్పంచి పయ్యావుల ఎల్లయ్య తెలిపారు. పేద కూలి కుటుంబానికి చెందిన శ్రీధర్ కు ఇద్దరు కుమార్తెలు. కుటుంబ మరణించడంతో ఆ కుటుంబం వీధిన పడినట్లు అయిందని వెంటనే మానవత్వంతో ప్రభుత్వం ఆదుకోవాలని అందుకోసం ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ బీర్ల ఐలయ్య ప్రత్యేక చూపాలని సర్పంచ్ పయ్యావుల ఎల్లయ్య కోరారు.

## వడదెబ్బకు గురై వ్యక్తి మృతి

**మునుగోడు,మే24,ప్రభాతవార్త:**



మండలంలోని చీకటిమామిడి గ్రామానికి చెందిన జీడిమడ్ల రాములు (67) వడదెబ్బకు గురై మరణించారు.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం జీడిమడ్ల రాములు ఉపాధి హామీ పథకంలో కూలి పనికి వెళ్లారు.ఇంటికి వచ్చిన తరువాత వాంతులు, విరేచనాలు మొదలైనవి.సాయంత్రం 5 గంటలకు మునుగోడు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేయించగా,ఆరోగ్యం మెరుగు పడుతున్నట్లు డాక్టర్లు తెలపడంతో తిరిగి ఇంటికి తీసుకొని వచ్చినట్లు,వచ్చిన వెంటనే వాంతులతో,బీపీ పెరగడంతో నల్గొండ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మెరైన చికిత్స కోసం తరలించారు.ఆసుపత్రికి చేరుకొనే లోపు మరణించినట్లు వైద్యులు నిర్ధారణ చేసినట్లు తెలిపారు.

## చండూరు పట్టణంలో కత్తిపోట్ల కలకలం

**చండూరు,మే24,ప్రభాతవార్త:**

మున్సిపాలిటీలో ఆదివారం ఇద్దరు యువకుల మధ్య గొడవ జరుగగా,గొడవ తీవ్రతరమై దోటి శివ అనే యువకుడుపై నాగిళ్ళ నరేష్ అనే వ్యక్తి కత్తితో దాడి చేసి గాయ పరిచాడని,శివను చికిత్స కోసం నల్లగొండ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# కళాశాల అభివృద్ధికి పూర్వవిద్యార్థులు తోడ్పడాలి

**ప్రధానాచార్యులు, ప్రొఫెసర్ బెల్లి యాదయ్య**

**నకిరేకల్, ప్రభాతవార్త .మే 24,** పూర్వ విద్యార్థులు కళాశాల సృష్టించుకున్న భౌతిక సంపద అని, గత పదిహేనేండ్లుగా విద్యను అభ్యసించి ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డ పూర్వ విద్యార్థులంతా కళాశాల అభివృద్ధికి కలిసిరావాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నకిరేకల్ ప్రధానాచార్యులు, ప్రొఫెసర్ బెల్లి యాదయ్య అన్నారు. నకిరేకల్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం నిర్వహించిన పూర్వవిద్యార్థుల సమ్మేళనానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. నకిరేకల్ ప్రాంతానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఒక గొప్ప వరమని పేర్కొన్నారు. కృషి, పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి చేరుకున్న పూర్వ విద్యార్థులు కళాశాలకు ప్రచారకర్తలుగా వ్యవహరిస్తూ అడ్మిషన్లు పెంచాలని సూచించారు. ప్రస్తుత విద్యార్థులకు కెరీర్ ఎదుగుదలకు సంబంధించి సూచనలు, సలహాలు అందించాలని, కళాశాల అంబాసిడర్లుగా బాధ్యత తీసుకుని అన్ని విధాలుగా తోడ్పాటు అందించాలని పూర్వ విద్యార్థులను కోరారు. అంతకుముందు స్వాతంత్ర్య సమరయోధుడు, సిక్కు వీరుడు షహీద్ కర్తార్ సింగ్ శరాబ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద పూలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అలుమ్నీ సమన్వయ కమిటీ కోఆర్డినేటర్ కె. ప్రవీణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ నాగు, అధ్యాపకులు డా. శ్రీనివాసాచారి, శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, డా. శంకర్, నర్సింహాచారి, శివశంకర్, ఉపేందర్, రవీందర్, సుభాషిణి, కార్యాలయ సిబ్బంది వెంకన్న, నరేందర్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.




# రాళ్లు తేలిన దారులు.. నోరు తెరిచిన గుంతలు..

కంకర రోడ్డుపై నరకయాత ప్రభుత్వాలు మారుతున్నా మారని రోడ్డులు... తీరని కష్టాలు







**నార్కెట్ పల్లి ప్రభాతవార్త మే 24** ఏళ్లు గడిచినా, నియోజకవర్గం మారినా గ్రామంలో రోడ్ల పరిస్థితి మాత్రం మారడం లేదు. ప్రభుత్వాలు మారుతున్నా, ప్రజా ప్రతినిధులు మారుతున్నా గానీ రోడ్లకు మాత్రం మోక్షం రావడం లేదని ఆ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నల్గొండ జిల్లా నార్కెట్ పల్లి మండలంలోని కొండపాకొని గూడెం నుండి ఔరవాణి వెళ్లే రోడ్డు మార్గం గత కొన్ని సంవత్సరాల నుండి శంకుస్థాపనలకే పరిమితం అయింది. ప్రభుత్వాలు మారినా,ప్రజా ప్రతినిధులు మారినా రోడ్డు మాత్రం మారడం లేదు. నల్గొండ నియోజకవర్గం లో నార్కెట్ పల్లి మండలం ఉన్నప్పుడు అభివృద్ధి లో భాగంగా అప్పుడు శంకుస్థాపనకే పరిమితమైంది.నేడు నకిరేకల్ నియోజకవర్గం మారినా నార్కెట్ పల్లి మండలంలో నాలుగు దఫాలుగా ఎమ్మెల్యేలు మారినా ఆ రోడ్డు మాత్రం శంకుస్థాపనకే పరిమితం అయింది. ఉన్న మట్టి రోడ్డుని రోడ్డు మంజూరు అయిందని కలవర్టులు పూర్తి చేశారు. మూడు సంవత్సరాల నుండి మట్టి రోడ్డుపై కంకర రోడ్డు కే పరిమితమైంది. వాహనదారులు, రైతులు, వెళ్లడానికి ఇబ్బందికరంగా మారింది. చాలామంది వాహనదారులు కింద పడి గాయాల పాలయ్యారు. వర్షాకాలంలో ఈ రోడ్డు మార్గంలో వెళ్లాలంటే రైతులకు చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. మన జిల్లా మంత్రి అయిన రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్వగ్రామానికి కూసంత దూరంలో ఉన్నటువంటి ఈ గ్రామ రహదారులను పట్టించుకోవాలని, ఇప్పటికైనా మోక్షం ఇవ్వాలని గ్రామస్తులు రోడ్ల పైన ప్రయాణించాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారని వారి ఈ సమస్యను పరిష్కరించి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ విప్, నియోజకవర్గ శాసనసభ్యులు వేముల వీరేశం, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులతో చొరవ తీసుకొని తక్షణమే నిలిపివేసిన రోడ్డు పనులను పూర్తి చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# మల్లెబోయిన బుచ్చయ్య మృతికి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి సంతాపం

**కట్టంగూర్, మే 24, ప్రభాతవార్త,** కట్టంగూర్ మండల కేంద్రంలోని అంబటివాగు గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు మల్లెబోయిన గోపి తండ్రి మల్లెబోయిన బుచ్చయ్య శనివారం అనారోగ్యంతో కన్ను మూశారు. ఈ విషయం తెలుసుకున్న నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఆదివారం అంబటివాగు గ్రామాన్ని సందర్శించారు. బుచ్చయ్య భౌతికకాయాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే, ఆయన పార్థివదేహంపై పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులైన గోపి, ప్రకాశంలను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన భరోసా ఇచ్చారు. నివాళులు అర్పించిన వారిలో కట్టంగూర్ మాజీ జెడ్పీటీసీ తరాల బలరామ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహా గౌడ్, పెద్ది ప్రవీణ్, అలాగే బిఆర్ఎస్ నాయకులు చౌగోని జనార్దన్ గౌడ్, అంతటి శ్రీనివాస్, నోముల వెంకటేశ్వర్లు, రాచకొండ యాదయ్య, మేడి రాములు, అంతటి నరేష్ గౌడ్, మునుగోటి ఉత్తరయ్య, జూనియర్ మైసయ్య తదితరులు పాల్గొని మృతునికి నివాళులు అర్పించారు.



# తాళ్లూరి నిర్మలకు ఎంపీ చామల నివాళి



**శాలిగౌరారం, ప్రభాతవార్త ,మే 24,** శాలిగౌరారం మండలంలోని మాదారం గ్రామానికి చెందిన పీఏసీఎస్ చైర్మన్ తాళ్లూరి మురళీ సతీమణి తాళ్లూరి నిర్మల అనారోగ్యంతో ఈనెల 17న మృతి చెందగా విషయం తెలుసుకున్న భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి సోమవారం ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేతతో కలిసి గ్రామంలోని మృతురాలి నివాసానికి వెళ్లి నిర్మల చిత్రపటానికి పూలు వేసి అంజలి ఘటించారు. ఆమె భర్త మురళితో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం చెప్పారు. ఆమె మృతిపట్ల ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నిర్మల పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఆయన వెంట నల్గొండ జిల్లా అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ నెంబర్ చెవిటి వెంకన్న వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ,శంకర్ రెడ్డి శాలిగౌరారం మండల అధ్యక్షులు సమరం రెడ్డి. పన్నాల రాఘవరెడ్డి ,బిక్షం రెడ్డి మాధవరం (కలాన్) సర్పంచ్ పరుశరాములు ంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు ఉన్నారు.




# బైండ్ ఓవర్ కేసులతో విద్యార్థి ఉద్యమాలను అణచలేరు

**: మాచర్ల సుధీర్**



**నార్కట్ పల్లి ప్రభాతవార్త మే 24** మహాత్మాగాంధీ యూనివర్సిటీలో అక్రమ ఔట్సోర్సింగ్ నియామకాలపై ప్రశ్నిస్తున్న విద్యార్థి నాయకులపై బైండ్ ఓవర్ కేసులు పెట్టడం ప్రజాస్వామ్య హక్కులపై దాడి అని ఎం ఎస్ ఎఫ్ నాయకుడు మాచర్ల సుధీర్ విమర్శించారు. అక్రమాలు చేయకపోతే విద్యార్థులు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సింది పోయి, పోలీసు కేసులతో ఉద్యమాలను అణచివేయాలని ప్రయత్నించడం వీసీ,రిజిస్ట్రార్ వైఫల్యానికి నిదర్శనమని ఆయన అన్నారు. యూని వర్సిటీలో రోస్టర్ నిబంధనలు, పారదర్శకత లేకుండా ఔట్సోర్సింగ్ నియామకాలు జరుగుతున్నాయనే ఆరోపణలు తీవ్రంగా విని పిస్తున్నప్పటికీ, వాటిపై స్పష్టత ఇవ్వకుండా విద్యార్థి నాయకులను టార్గెట్ చేయడం దారుణమని పేర్కొన్నారు. అక్రమాలను బయటపెడుతున్న నాయకులపై ఒత్తిడి తెచ్చి ఉద్యమాన్ని ఆపేయాలని చూస్తే విద్యార్థి సమాజం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ఎండాకాల సెలవులు ముగిసిన వెంటనే అక్రమ నియామకాలపై విద్యార్థి ఉద్యమాలు మరింత ఉధృతం అవుతాయనే భయంతోనే యూనివర్సిటీ విద్యార్థి సంఘం డి ఆర్ ఎస్ వి నాయకుడు వాదపల్లి నవీన్‌ను నార్కెట్‌పల్లి పోలీసుల ద్వారా ఎమ్మార్వో ముందు బైండ్ ఓవర్ చేయించారని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం నేరం కాదని, అక్రమాలను ప్రశ్నించే ప్రతి విద్యార్థి గొంతును అణిచివేయాలని చూస్తున్న వీసీ , రిజిస్ట్రార్ తమ వైఖరిని తక్షణమే మార్చుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే మహాత్మాగాంధీ యూనివర్సిటీ విద్యార్థులు పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధమవుతారని ఆయన హెచ్చరించారు.

# కష్టజీవుల చెమట చుక్కల నుండి పుట్టిందే ఎర్ర జెండా...

**కుమ్మరి శంకర్**

**నార్కట్ పల్లి ప్రభాతవార్త మే 24** ఎంతోమంది కార్మికుల ప్రాణాల త్యాగాలతో సాధించుకున్నదే మేడే, ఆ రోజు 12 గంటల పని దినాన్ని ఎనిమిది గంటలకు కుదించాలని ఎంతోమంది కార్మికులు పోరాటం చేసి ఆ పోరాటంలో అమరులైన నెత్తుటి చుక్కల్లో పుట్టిందే ఎర్రజెండా అని మాజీ ఎంపీటీసీ కుమ్మరి శంకర్ అన్నారు.మేడే పురస్కరించుకొని నార్కట్ పల్లి మండలం శేరుబావిగూడెంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆదివారం నాడు సిపిఐ(ఎం) పార్టీ శాఖ కార్యదర్శి అలుగుబెల్లి లింగారెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్లుగా తీసుకురావడం జరిగింది . దీన్ని పూర్తిగా కార్మికులు, కర్షకులు అందరు కలిసి తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు దండు రవి,బొల్లెద్దు సైదులు, కల్లూరి యాదమ్మ, పులిపెల్లి రాఘవరెడ్డి, చలపతిరెడ్డి, బత్తుల వెంకట్ రెడ్డి, సింహం, శంకర్ రావు, ఎల్లిదండ వెంకన్న, నంద్యాల అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కొనుగోలు చేసిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో మిల్లులకు తరలించి

## కొనుగోలు కేంద్రాలలో ధాన్యం నిల్వ లేకుండా క్లోజ్ చేయాలి

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్






**నల్గొండ ,ప్రతినిధి, ప్రభాతవార్త ,మే 24** ఆదివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తో కలిసి ధాన్యం కొనుగోలు పై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా ఖమ్మం జిల్లా నుండి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వివిధ ప్రాంతాల నుండి రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, జిల్లాల కలెక్టర్లు, పౌరసరఫరాలు, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులతో రబీ ధాన్యం కొనుగోలు ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు నల్గొండ జిల్లాలో రబీ ధాన్యం కొనుగోలు ప్రక్రియ పై జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ ముందే సిద్ధం చేసుకున్న కార్యాచరణ ప్రణాళిక ప్రకారం రానున్న 6, 7 రోజుల్లో జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని, ఇందుకుగాను ప్రతిరోజు ధాన్యం కొనుగోళ్లను పర్యవేక్షించడమే కాకుండా, సంబంధిత అధికారులతో సమీక్షించి, మిల్లుల వద్ద తక్షణమే ధాన్యం అన్లోడింగ్ చేసుకునేలా చర్యలు తీసుకుంటామని పౌరసరఫరాల శాఖ మంత్రికి తెలియజేశారు. అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం మొత్తాన్ని వారం రోజుల్లో పూర్తిస్థాయిలో మిల్లులకు తరలించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను క్లోజ్ చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు పంపించాలని, మిల్లర్లు వెంటనే ధాన్యాన్ని దించుకోవాలని, ఏ కొనుగోలు కేంద్రంలో ధాన్యం పెండింగ్ లేకుండా చూడాలని చెప్పారు. ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియ వేగవంతం చేసి రైతుల ఖాతాల్లో త్వరగా డబ్బులు జమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంతకుముందు పౌరసరఫరాల శాఖ మంత్రి మంత్రి ఎన్ .ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో అత్యధికంగా వరి పండించిన రాష్ట్రంగా తెలంగాణ మొదటి స్థానంలో నిలిచిందన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 141 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగిందని, ఇంకా 8.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరగాల్సి ఉందని, అధికారులు వెంటనే కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. మిల్లర్లు, ట్రేడర్లు తాలు, తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మరోసారి హెచ్చరించారు. అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని సూచించారు. వారం రోజుల్లో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వ లేకుండా పూర్తిగా కొనుగోలు చేసి కొనుగోలు ప్రక్రియను ముగించాలని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, అదనపు ఎస్పీ రమేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, పౌరసరఫరాల అధికారి వెంకటేష్, డిఎం రాంపతి , మార్కెటింగ్ ఎడి ఛాయాదేవి ,ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు .

# ఈనెల 28లోపు కొనుగోళ్లు పూర్తి చేయాలి

### ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

**నకిరేకల్, ప్రభాత వార్త. మే 24,**



యాసంగి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో మరింత వేగం పెంచి ఈనెల 28లోపు పూర్తిచేయాలని చామల కిరణ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదశించారు. నకిరేకల్ పట్టణ కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో కేతపల్లి, నకిరేకల్, కట్టంగూర్ మండలాలకు సంబంధించిన ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి ఆయన ఆదివారం సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు మండలాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటివరకు 23 కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తిచేసినట్లు వెల్లడించారు. మిగిలిన కేంద్రాల్లోనూ ఈ నెల 28వ తేదీలోపు కొనుగోళ్ల ప్రక్రియను పూర్తిచేయాలని అధికారులకు గడువు విధించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా కొనుగోళ్లు నిర్వహించాలని సూచించారు. రైతులు తెచ్చిన ధాన్యం కల్లాల్లో ఎక్కువ రోజులు నిల్వ ఉండకుండా త్వరితగతిన తరలించడంతో పాటు ధాన్యం లారీలను మిల్లర్లు ఎప్పటికప్పుడు దిగుమతి చేసుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. లారీల సంఖ్య పెంచడంతో పాటు గన్నీ బ్యాగులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడటమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత, మార్కెట్ చైర్మన్ గుత్తా మంజుల మాధవ్ రెడ్డి డి.టి.సి.ఎస్ .జ్యోతి తహసిల్దార్ యశ్వంత్ రాజు ఆర్.ఐ. శ్యాంసుందర్ రెడ్డి పన్నాల రాఘవరెడ్డి లింగాల వెంకన్న అధికారులు, సీఈవోలు పాల్గొన్నారు.

# నల్గొండ జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలను పారదర్శకంగా న నిర్వహిస్తాం

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త. మే 24** ఆదివారం ఉదయాదిత్య భవన్లో నిర్వహించిన గ్రేడ్ వన్, గ్రేడ్ 2 ,గ్రేడ్ 3 పంచాయతీ కార్యదర్శుల బదిలీల కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా బదిలీల ప్రక్రియపై పంచాయతీ కార్యదర్శులకు ఆయన క్షుణ్ణంగా వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలపై జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం బదిలీలకు అర్హత ఉన్న ఉద్యోగుల జాబితాను రూపొందించడం జరిగిందని ,వారు ఇచ్చిన ఆప్షన్స్ ప్రకారం ప్రత్యేక కేటగిరీలకు ప్రాధాన్యత ఇస్తూ బదిలీలు చేపట్టినట్టు వెల్లడించారు. జిల్లాలోని అన్ని శాఖలలో బదిలీలను పూర్తి పారదర్శకంగా, నియమ నిబంధనల ప్రకారం నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు . బదిలీల సందర్భంగా భార్యాభర్తల కేసులు, వైద్య కారణాలు, ఇతర అన్ని రకాల కేటగిరీలను పరిగణనలోకి తీసుకొని బదిలీలు చేపట్టడం జరిగిందని ,ఎలాంటి బంధుప్రీతి, ఎలాంటి ఆశ్రిత పక్షపాతం లేకుండా పూర్తి పారదర్శకంగా బదిలీలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. అదే విధంగా పంచాయతీ కార్యదర్శుల బదిలీలను సైతం చేపట్టడం జరిగిందని చెప్పారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి శంకర్ నాయక్, తదితరులు ఉన్నారు. అనంతరం జిల్లా పరిషత్ లో నిర్వహించిన ఉద్యోగుల బదిలీల ప్రక్రియకు జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. జడ్పిసిఓ ప్రేమ్ కరణ్ రెడ్డి ఉన్నారు.



## నల్లగొండ వార్త

# ముదిరాజ్ సింహావలోకనం సదస్సు విజయవంతం చేయాలి

### డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్ పిలుపు



**నల్గొండ టౌన్ మే 24, ప్రభాత వార్త:** ముదిరాజ్ విద్యా వంతుల వేదిక ఆధ్వర్యంలో ఈనెల 26న హైదరాబాద్ లో నిర్వహించే ముదిరాజ్ సింహావలోకనం సదస్సు ను, ముదిరాజ్ ల జీవన స్థితిగతులు, సమాజంపై పిట్టల రవీందర్ ముదిరాజ్ రాసిన పుస్తకం ఆవిష్కరణ ను విజయవంతం చేయాలని ముదిరాజ్ విద్యావంతుల వేదిక నాయకులు, సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మెన్ డా.బొమ్మర బోయిన కేశవులు ముదిరాజ్ పిలుపునిచ్చారు. ఆదివారం నల్లగొండలోని డా.బీ. ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సదస్సు, పుస్తకావిష్కరణ గోడపత్రికలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డా.కేశవులు ముదిరాజ్ మాట్లాడుతూ.. ముదిరాజ్ సమాజ ప్రస్థానాన్ని, వాస్తవాలను అక్షరబద్ధం చేస్తూ పిట్టల రవీందర్ పుస్తకం రాశారని చెప్పారు. హైదరాబాద్లోని నెక్లెస్ రోడ్ లో ఉన్న జలవిహార్లో ఈనెల 26 మంగళవారం ఈ సదస్సు జరుగుతుందని చెప్పారు. ముదిరాజ్ జాతి స్థితిగతులను, వర్ధమాన, భవిష్యత్తులను కళ్ళకు కట్టే ఈ విలువైన గ్రంథ ఆవిష్కరణకు ముదిరాజ్ మేధావులు, యువత, పెద్దలు అందరూ భారీ సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ సదస్సు పుస్తకావిష్కరణకు రాష్ట్ర మంత్రి వాకాటి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని, ముదిరాజ్ విద్యావంతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేశబోయిన శంకర్ ముదిరాజ్, కట్ల సైదులు, మేఖల శ్రీహరి, సుదర్శన్, బాల్య, పిట్టల శంకర్, అజయ్, శివ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ చిలుకు స్వామికి ఘన సన్మానం

**ఆలేరు, మే 24 (ప్రభాతవార్త):**



బందు సేవా మండలి ఆధ్వర్యం లో సుందరయ్య భవన్లో నిర్వ హించిన మహా సన్మానోత్స వంలో తెలంగాణ శ్రమశక్తి అవార్డు గ్రహీత డాక్టర్ చిలుకు స్వామిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి మాదిగ మహాశక్తి అధ్యక్షుడు, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, తెలంగాణ కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్ ఖమ్మంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మట్టిలో పుట్టిన మాణిక్యంలా డాక్టర్ చిలుకు స్వామి మన సమాజంలో ఎదగడం గర్వించదగ్గ విషయమన్నారు. ట్రాక్మ్యాన్గా ఉద్యోగ జీవితం ప్రారంభించి, దక్షిణ భారతదేశంలోనే ఒక రైల్వే విభాగ సహకార సంఘానికి అధ్యక్షుడిగా ఎన్నిక కావడం ఆయన కృషి, పట్టుదలకు నిదర్శనమని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయన సేవలను గుర్తించి శ్రమశక్తి అవార్డుతో సత్కరించడం నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు గర్వకారణమని పేర్కొన్నారు. యువతతో పాటు ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు కూడా డాక్టర్ చిలుకు స్వామిని ఆదర్శంగా తీసుకుని తమ తమ రంగాల్లో ప్రతిభ కనబరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైల్వే రిటైర్డ్ అధికారి భరత్ భూషణ్, బీసీ గురుకుల కార్యదర్శి మల్లయ్య పట్టు, ప్రొఫెసర్ ముత్తయ్య, ప్రొఫెసర్ మల్లేశం, జేబీ రాజు, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు డాక్టర్ అలెగ్జాండర్, గొల్లపల్లి దయానంద్, హైకోర్టు జీపీ గడ్డం వీరు, రైల్వే ఉద్యోగులు, బందు సేవా మండలి నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొని డాక్టర్ చిలుకు స్వామిని అభినందించారు.

# నెలాఖరుకల్లా కొనుగోళ్లు పూర్తి చేయాలి

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రైతులకు ఇబ్బందులు కలిగిస్తే మిల్లర్లపై కఠిన చర్యలు





యాదాద్రి భువనగిరి బ్యూరో, ప్రభాత వార్త:

రాష్ట్రంలో యాసంగి2026 వరి ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేసి, ఈ నెలాఖరుకల్లా అన్ని కొనుగోళ్లు పూర్తి చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, పౌర సరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్రతో కలిసి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్ తదితరులు అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వరి ధాన్యం, జొన్న, మొక్కజొన్న కొనుగోళ్ల పురోగతిని సమీక్షించారు. వేసవి తీవ్రత, హమాలీల కొరత వంటి ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ అధికారులు సమర్థవంతంగా కొనుగోళ్లు నిర్వహించడం అభినందనీయమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా యాసంగి సీజన్‌కు సంబంధించి 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటివరకు 51 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోళ్లు పూర్తయ్యాయని వెల్లడించారు. గత మూడు సీజన్లుగా రైతుల నుండి ప్రభుత్వ పరంగా అత్యధిక ధాన్యం కొనుగోలు చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలుస్తోందని ఆయన గుర్తు చేశారు. యాసంగి సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 8575 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి భారీ స్థాయిలో ధాన్యం సేకరిస్తున్నామని తెలిపారు. రైతుల ఖాతాల్లో ఇప్పటివరకు రూ.45 వేల కోట్లకు పైగా చెల్లింపులు జమ చేసినట్లు వెల్లడించారు. అకాల వర్షాల ముప్పు ఉన్నందున కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని అధికారులకు సూచించారు. ఒకవేళ వర్షాలకు ధాన్యం తడిసినా ప్రభుత్వం తరఫున కొనుగోలు చేసి బాయిల్డ్ మిల్లులకు తరలించేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు ఎటువంటి నష్టం జరగకుండా భరోసా కల్పించాలని స్పష్టం చేశారు. తాలు, తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తే మిల్లర్లు, ట్రేడర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో సమస్యలు ఉంటే వెంటనే ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్లకు సూచించారు. మరో వారం రోజుల పాటు అప్రమత్తంగా వ్యవహరిస్తూ కొనుగోళ్లు సాఫీగా సాగేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ వరి కొయ్యలకు నిప్పు పెట్టడం వల్ల పర్యావరణానికి హాని కలగడంతో పాటు భూసారం దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాల వారీగా రైతులకు అవగాహన కల్పించి కొయ్యలు కాల్చకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మంత్రి సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిశోర్, చిత్రా రామచంద్రన్, దివ్య దేవరాజన్ తదితరులు ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 25 నుంచి నిర్వహించనున్న మహిళా సంక్షేమ వారోత్సవాలపై కలెక్టర్లకు మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, సివిల్ సప్లై మేనేజర్ హరికృష్ణ, సివిల్ సప్లై అధికారి రోజారాణి, జిల్లా వ్యవసాయ అధికారి రమణారెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఈనెల 26 నుండి రైతుగోస బిజెపి భరోసా

"భువనగిరి రూరల్ మే 24 ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణ కేంద్రంలోని ఎమ్మెన్నార్ గార్డెన్ లో ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట ప్రధాన కార్యదర్శి వేముల అశోక్ హాజరై మాట్లాడుతూ రేపటి నుంచి వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద "రైతు గోసా బీజేపీ భరోస్తా పేరిట రైతు యాత్ర చేపట్టాలని పిలుపునిచ్చారు. అందులో బాగంగా ఈనెల 26 న గజ్వేల్ నుండి యాదాద్రి భువనగిరి జిల్లా మీదగా వివిధ మండలాలను సందర్శిస్తూ ధాన్యం ఎంత కొనుగోలు చేశారో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాల పై నేరుగా రైతులతోనే మాట్లాడించాలని తెలిపారు. రైతుల సంక్షేమమే బిజెపి లక్ష్యమని అన్నారు. అన్నదాతలకు ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలపై ప్రశ్నించాలని, అమలు చేసే వరకు రైతులతో పాటు ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కిసాన్ మోర్చా జాతీయ నాయకులూ గోలి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రైతు గోసా బీజేపీ భరోస్తా యాత్రలో అధిక సంఖ్యలో రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి ,రాష్ట కార్యవర్గ సభ్యులు మాయ దశరథ , మాజి రాష్ట కార్యవర్గ సభ్యులు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ , జిల్లా ఉపాధ్యక్షుడు పట్నం శ్రీనివాస్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి, పట్టన అధ్యక్షుడు రత్నపురం బలరాం , పాదరాజు ఉమా శంకర్ బబ్బూరి సురేష్ మండల అధ్యక్షుడు చిరిక సురేష్ రెడ్డి, ముఖ్య నాయకుల పాల్గొన్నారు






## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

.. బొమ్మలరామారం మే 24 ప్రభాతవార్త :



యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ 19992000 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం మండలంలోని రంగాపూర్ గ్రామ శివారులో ఉన్న ఓం శివ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తమ ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకు కలిసి చదువుకున్న విద్యార్థిని విద్యార్థులకు ఆపద వస్తే అండగా ఉంటామని. జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్లో నేటి విద్యార్థులకు చదువుకోవడానికి ఉపయోగపడే వస్తువులు వారికిఅవసరమైన సహాయం చేస్తామని వారు అన్నారు.... గత స్మృతులను నెమరు వేసుకుంటూ నేటి తరంలో ఎలా ఉండాలో తమ తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచే విధంగా కొందరి జీవన శైలి ఉందని వారు గుర్తు చేసుకున్నారు... ఈ కార్యక్రమంలో బేతాళ పాండు పండుగ ప్రభాకర్ జూపల్లి బాలకృష్ణ. మైలారం సుదర్శన్ తిరుమల శోభన్ బాబు గౌడ్ దాసరి సుధాకర్ రెడ్డి. సిద్దిరాజు బేతళ యాదగిరి. కైలాష్ జైహిందర్. రాజకుమార్.శ్రీ వాణి.రజిత.జానకి.సబితా రాములమ్మ. అనురాధ. సునీత.భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు..

## ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలి

ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు మమత

భువనగిరి రూరల్ మే 24 ప్రభాతవార్త



..తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని, విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు మేడబోయిన మమత డిమాండ్ చేశారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవనంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు ఎం మమత మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రైవేటు విద్యాసంస్థలు ఎలాంటి అనుమతులు లేకుండా రోజురోజుకు పుట్టగొడుగుల మాదిరిగా పుట్టుకొస్తున్నాయని, నియంత్రణ చట్టం అమలులో లేకపోవడంతో విద్యను వ్యాపారంగా చేసుకుని డొనేషన్లు,పుస్తకాలు, యూనిఫాం లు అమ్ముతూ తల్లిదండ్రుల నుంచి వేళల్లో ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికీ ఫీజుల నియంత్రణ చట్టం తీసుకు రాలేదని,తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ విద్యా సంవత్సరంలో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి, లావుడియా రాజు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఈర్ల రాహుల్, హిందూ రాణి, ధరావత్ జగన్ నాయక్, పుట్టల ఉదయ్ జిల్లా కమిటీ సభ్యులు ప్రసన్న ,అక్షిత తదితరులు పాల్గొన్నారు

## జాతీయస్థాయి బేస్ బాల్ జట్టుకు జిల్లా క్రీడాకారుల ఎంపిక

**మిర్యాలగూడ, మే 24 ప్రభాతవార్త**

24 నుండి 29 వరకు ఒడిశా రాష్ట్రంలోని భువనేశ్వర్‌లో జరుగనున్న జాతీయ స్థాయి 30వ సబ్ జూనియర్ బేస్ బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలకు నల్గొండ జిల్లా క్రీడాకారులు ఎంపికైనట్లు జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు అమరావతి సైదులు, కార్యదర్శి చిర్రా మల్లేష్ యాదవ్, బేస్ బాల్ అసోసియేషన్ గౌరవ సభ్యులు పాశం నరసింహారెడ్డి లు ఆదివారం తెలిపారు. తెలంగాణ తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్న బాలికల జట్టులో ఆర్. తన్మిత, జె. సనా, ఏ. భ్రితిక లు ఆడనుండగా బాలుర విభాగంలో సాయి చరణ్ ఎంపికైనట్లు పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో రాణించి




జాతీయస్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహించడం జిల్లా కి గర్వకారణం అన్నారు. నేషనల్ పోటీలో సైతం విజయం సాదించాలని ఆకాంక్షించారు. ఎంపికైన క్రీడాకారులను కోచ్‌లు మోనిక, శంకర్, శోభ, జోజి, రవిశేఖర్ అభినందించారు.




## అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

**మిర్యాలగూడ, మే 24. ప్రభాతవార్త:.**

పేదల అభ్యున్నతి, సంక్షేమానికి పాటుపడే ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ని కాంగ్రెస్ అందిస్తున్న ప్రజా ప్రభుత్వం ప్రజా పాలనలో అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ) అన్నారు. నియోజకవర్గంలోని దామరచర్ల మండలం నర్సాపూర్ గ్రామంలో ఆదివారం ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అందులో భాగంగా పేదల సొంతింటి కల సహకారం కొరకు అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడంతో పాటు ప్రభుత్వ ప్రాధామ్యా లైన గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు భరోసా, చేయూత, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం తో పాటు నూతనంగా రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయల బీమా పథకాన్ని ప్రవేశపెడుతుందన్నారు. ప్రభుత్వ



సంక్షేమ పథకాలలో లబ్ధి పొందిన లబ్ధిదారులే ప్రచార కర్తలుగా పనిచేసి ప్రభుత్వ పథకాలను ఇంటింటికి తీసుకెళ్లడంతో పాటు ప్రజా ఆశీర్వాదంతో ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, ఇతర ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులున్నారు

## కాంగ్రెస్ బలోపేతానికి యూత్ కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలి

**మిర్యాలగూడ, మే 24 ప్రభాతవార్త**



కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యూత్ కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలని నల్గొండ జిల్లా ఇంచార్జ్‌లు దుబ్బాక చంద్రిక, నాగార్జున,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి నియోజకవర్గ ఇంచార్జి కొర్ర రామ్ సింగ్ లు కోరారు. నియోజకవర్గ అధ్యక్షులు షేక్ అజారుద్దీన్ ఆధ్వర్యంలో ఆదివారం మిర్యాలగూడలో జరిగిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో వారు మాట్లాడారు. యువజన కాంగ్రెస్ అంటే కాంగ్రెస్ పార్టీకి వెన్నెముక అని నియోజకవర్గం వ్యాప్తంగా అన్ని కమిటీ లు ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు షేక్ సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న తోపుచర్ల గ్రామస్థులు

**మాడుగులపల్లి, మే 24 ప్రభాతవార్త**



మండలంలోని తోపుచర్ల గ్రామానికి చెందిన నిమ్మల ప్రభాకర్ (35) అనారోగ్యం తో హైదరాబాద్ లోని ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మృతి చెందాగా, గ్రామస్థులందరి సహకారంతో, పార్టీలకు, కులాలకు అతీతంగా, పదవ తరగతి మిత్రులు, ఇటుకల బట్టి యాజమాన్యం, యాదవవుల సహకారం, గ్రామ ప్రజలందరి సహకారంతో, ఆదివారం నాడు మొత్తంగా, 2,14,000 రెండు లక్షల పదనాలుగు వేల రూపాయలను మృతుడి కుటుంబ సభ్యులకు అందచేశారు. కార్యక్రమం లో, గ్రామ సర్పంచ్ నన్నెబోయిన పార్వతమ్మ రమేష్, ఉప సర్పంచ్ నరేష్, పాలుట్ల బాబయ్య, మంగా యాదయ్య, బొప్పని నగేష్, శ్యాం సుందర్, తదితరులున్నారు

## ఘనంగా టీ పిసీసీ అధ్యక్షులు మహేష్ జన్మదిన వేడుకలు

**మాడుగులపల్లి, మే 24ప్రభాతవార్త**



తోపుచర్ల గ్రామం లో,కాంగ్రెస్ పార్టీ యంగ్ అండ్ డైనమిక్ యువ నాయకులు గడ్డం పురుషోత్తం రెడ్డి నిర్వహించిన, అమ్మ వారి ఉత్సవ వేడుకలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించా రు అనంతరం , అనంతరం వారి నివాసం లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు (టీపి సీసీ ) బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి హాజరై ఘనంగా కేకు కటింగ్ చేసి, శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట డీసీసీ అధ్యక్షులు పున్నా కైలాష్ నేత గడ్డం చంద్ర శేఖర్ రెడ్డి, పాశం సంపత్ రెడ్డి, మాజీ జెడ్పిటీసీ పుల్లెంల సైదులు, మండలం లోని వివిధ గ్రామల సర్పంచులు,కాంగ్రెస్ నాయకులు,ఆరూరి నరేష్, కును కుంట్ల అంజయ్య, పందిరి మారయ్య,సేపూరి సత్య నారాయణ, కళ్లు శ్రీనివాస్ రెడ్డి, అండెం యాదయ్య, ఆర్ సీ రెడ్డి, చింత కాయల సతీష్, కొత్త ప్రభాకర్ రెడ్డి, కళ్లూరి వెంకట్ రెడ్డి, తదితరులున్నారు.

## కుళ్ళిపోయిన స్థితిలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం

**మిర్యాలగూడ, మే 24, ప్రభాతవార్త**

మిర్యాలగూడ పట్టణంలోని కలాల్వాడలో ఆదివారం గుర్తుతెలియని మృతదేహం వెలుగులోకి వచ్చి కలకలం రేపింది. వన్ టౌన్ సిఐ నాగభూషణరావు తెలిపిన వివరాల మేరకు.రాజీవ్ చౌక్ సమీపంలోని బంటు పార్వతమ్మ ఇంటి పక్కగా రెండు ఇండ్ల మధ్య ఇరుక్కుని చనిపోయి పూర్తిగా కుళ్ళిపోయిన స్థితిలో ఉన్న మృతదేహం నుండి తీవ్రదుర్గంధం వస్తుండటంతో, స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో అక్కడికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని వెలికి తీశారు. గుర్తుపట్టడానికి వీలు లేకుండా ఉన్న మృతదేహం వంటిపై బ్లూ కలర్ షార్ట్, మెడలో ఒక తాయిత్తు ఉండగా, వయసు సుమారు 55, 60 సంవత్సరాల మధ్య ఉంటుందని పోలీసులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. ఎవరైనా మృతదేహం ఆనవాళ్లు తెలిసి ఉంటే వన్ టౌన్ పోలీసులకు సమాచారం అందించాలని సిఐ కోరారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి, మృతుడి మరణం పై దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు

## రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగరాలి

**మాడుగులపల్లి, మే 24 ప్రభాతవార్త**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగరాలని అన్నారు. మండలంలో జెడ్పిటీసీ,ఎం టీసీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకునేలా, గ్రామస్థాయిలో కాంగ్రెస్ భలోపేతానికి కృషిచేయాల నీ,కాంగ్రెస్ పార్టీ మండల యూత్ నాయకులు, యంగ్ అండ్ డైనమిక్ లీడర్ గడ్డం పురుషోత్తం రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా వారిని చింత కాయల సంతోష్ యాదవ్, చిట్యాల సురేష్, చిట్యాల యల్లయ్య కలసి శుభాకాంక్షలు తెలిపారు.



## ఆలయంలో విశేష పూజలు

**యాదగిరిగుట్ట మే 24 (ప్రభాత వార్త):**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం లో ఆది వారం స్వామి అమ్మ వార్ల కు శేష పూజలను ఆలయ అర్చకులు నిర్వహించారు ఈ సందర్భంగాఉదయం సుదర్శన నరసింహ హోమాన్ని ఆలయ అర్చకులు నిర్వహించారు.అలాగే స్వామి అమ్మవార్ల కు విశేష పూజలను, యాగశాలలో హోమాలను, స్వామి అమ్మవార్లకు విశేష సేవను నిర్వహించారు. స్వామి అమ్మ వార్లకు ఉదయం పంచామృ తాలతో అభిషేకం గావించారు. అనంతరం స్వామి అమ్మ వార్లకు పట్టు వస్త్రాలను ధరింపజేసి వివిధ రకాల పుష్పమా లికలతో శుబాయమానం గా అలంకారం చేశారు .అనంతరం స్వామి అమ్మవారికి ప్రత్యేక పూజలను చేసిన అనంతరం ఉత్సవమూర్తులను ప్రత్యేక సేవలో అధి ష్టింపజేసి ఆలయ తిరుమాడ వీధులలో ఊరేగింపు నిర్వహిం చారు. యాగశాలలో సుదర్శనం, నారసింహం, లక్ష్మీ, గరుడ వంటి దేవతల మూలమంత్రాలతో హవనం నిర్వహించారు.అలాగే సాయంత్రం వేళ అమ్మవారిని ప్రత్యేక సేవలో అదిష్టింపజేసి ఆలయ తిరుమాడ వీధులలో మంగళ వాయిద్యాలతో భాజ భజంత్రీలతో వేద పండితుల వేదనాధాలు,వేదమంత్రాల మధ్య సుమారు గంట పాటు సేవను ఊరేగింపు చేశారు . ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కాండూరి వెంకటాచార్యులు,సురేంద్ర చార్యులు, కిరణ్ కుమార్ ఆచార్యులు, శ్రీధరాచార్యులు, వజ్జల లక్ష్మణాచార్యులు, నరేష్ కుమార్ ఆచార్యులు, ఆలయ అధికారులు సురేం దర్ రెడ్డి చంద్రమోళి అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# జనగణనలో కుల గణన పట్ల బిజెపి తన స్పష్ట మైన వైఖరిని ప్రకటించాలి

**పాలకీడు, మే,24, ప్రభాతవార్త**

జనగణనలో కుల గణన పట్ల మరియు బీసీ రిజర్వేషన్ పట్ల బిజెపి తన స్పష్టమైన వైఖరిని తెలియజేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు పాలకీడు మండల కేంద్రలో విడుదల చేసిన పత్రిక ప్రకటనలో... బీసీ రిజర్వేషన్ల గురించి బీజేపీ నాయకులు తలో మాట తలో విధంగా ప్రకటిస్తున్నారని తెలంగాణకు చెందిన ఒక బిజెపి ఎంపీ కాంగ్రెస్ పార్టీ వాళ్లు మంత్రి పదవుల్లో కూడా రిజర్వేషన్ ఇవ్వాలని కోరుతాడు రాష్ట్ర అధ్యక్షుడు షెడ్యూల్ నైన్ లో చేర్చడం సాధ్యం కాదని ప్రకటిస్తాడు. కేంద్రమంత్రి ముస్లింలకు వ్యతిరేకంగా మాట్లాడుతాడు. ఇలా తలో రకంగా మాట్లాడడం ఏ పార్టీలోను లేదని తమది క్రమశిక్షణ గల పార్టీ అని స్వయం ప్రకటిత క్రమశిక్షణ గల పార్టీలో ఉన్నవారు తలో విధంగా మాట్లాడడం సమంజసమేనా అని ఆయన ప్రశ్నించారు అసలు కుల గణనలో జన గణన పట్ల బిజెపికున్న స్టాండ్ ఏమిటో దేశ ప్రజలకు ముఖ్యంగా తెలంగాణ



ప్రజలకు తెలియజేయాలని, తెలంగాణ లో 42 శాతం స్థానిక సంస్థలకు రిజర్వేషన్ ఇవ్వకుండా ఎంపీటీసీ మరియు జెడ్పిటిసి ఎన్నికల నిర్వహించడం ఎవరితరం కాదని ఆయన స్పష్టం చేశారు గతంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతాంగానికి ఉరి తాళ్లు వేసే నల్ల చట్టాల విషయంలో మడమ తిప్పారని ఇటీవల కాలంలో పాకిస్తాన్తో యుద్ధం విషయంలో ఆర్భాటంగా యుద్ధం ప్రకటించి ట్రంపు కంపు ఆదేశాలతో యుద్ధానికి గుడ్ బై చెప్పారని, బీసీ కుల గణన చేయకుండా 11 సంవత్సరాలు తప్పించుకు తిరుగుతూ దేశవ్యాప్తంగా లేచిన బీసీ ఉద్యమాలకు తలొగ్గి బీసీ కుల గణనకు ఆర్డినెన్స్ జారీ చేశారని కానీ కులగణన కు ఎలాంటి ప్రత్యేక చర్యలు చేపట్టలేదని అలాగే ఇప్పుడు కూడా బీసీ రిజర్వేషన్ బిల్లులు షెడ్యూల్ నైన్లో చేర్చకుండా తప్పించుకోలేరని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# తెలంగాణ అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం

## ఎమ్మెల్సీ శంకర్ నాయక్

**హుజూర్ నగర్ టౌన్, మే 24, ప్రభాత వార్త :** తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందు కు ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని ఎంఎల్ సి శంకర్ నాయక్ అన్నారు. ఆదివారం హుజూర్ నగర్ పట్టణానికి విచ్చే సిన ఆయన మంత్రి ఉత్తమ్ కుమా ర్ రెడ్డి సహ కారంతో రాష్ట్ర పెరిక కార్పొరేషన్ ఛైర్మెన్ గా నియమితు లైన దొంగరి వెంకటేశ్వర్లు పట్టణ మున్సిపల్ ఛైర్మెన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, వైస్ ఛైర్మెన్ తన్నీరు మల్లికార్జున్ లను పూలమాలలు శాలువాలతో సత్కరించి అభినంద నలు తెలిపి అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా అర్హులైన పేదలందరికీ సన్న బియ్యం అందిస్తున్న గొప్ప ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నా రు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కోట్ల



అధిరూపాలతో ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయ డంతో పాటు పార్టీ కార్యకర్తలకు నాయకులను నామినేటెడ్ పదవు లు ఇచ్చి ప్రోత్సహిస్తున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ వందకు పైగా సీట్లను పొంది అధి కారంలోకి రావడం ఖాయం అన్నా రు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భూక్యా మంజు నాయ క్, నవీన్ నాయక్, మూడ్ నాగేశ్వర రావు నాయక్ తదితరులు పాల్గొ న్నారు

# ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులుగా మల్లారెడ్డి

**గరిడేపల్లి, మే 24, ప్రభాతవార్త :**

గరిడేపల్లి మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా మేకల మల్లారెడ్డిని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన ఉప సర్పంచుల సమావేశం హుజూర్నగర్ నియోజకవర్గం ఉపసర్పంచిన ఫోరం కమిటీ ఇంచార్జ్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఉపసర్పంచ్ లందరూ ఏకగ్రీవంగా మండల ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులుగా మేకల మల్లారెడ్డిని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా యమ గాని శైలజ, ప్రధాన కార్యదర్శిగా పోరాల వెంకటేశ్వర్లు, కోశాధికారిగా జాల నాగమణి బిక్షం, సహాయ కార్యదర్శిగా మాతంగి సంజీవ, గౌరవ సలహాదారులుగా యానాల



సోమయ్య తో పాటు పలువురు కార్య వర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఫోరం అధ్యక్షుడిగా ఎన్నికైన మల్లారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రమంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపుర అంజన్ రెడ్డి, మాజీ ఎంపీపీ పైడిమర్రి రంగనాథ్, మాజీ జడ్పిటిసి పెండ్యం శ్రీనివాస్ గౌడ్, మాజీ సహకార సంఘం చైర్మన్ బండా నర్సిరెడ్డి సహకారంతో ఎన్నిక జరిగిందని ఉప సర్పంచ్లు ఎదుర్కొనే సమస్యలను గుర్తించి వాటిని సామరస్యంగా పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# ర్యాష్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు

**హుజూర్ నగర్ క్రైమ్, మే24, ప్రభాతవార్త:**

వాహనదారులు ప్రమాదకర విన్యాసాలు, ప్రజలకు ఆటంకం కలిగించేలా ర్యాష్గా డ్రైవింగ్ చేసే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హుజూర్ నగర్ ఎస్ ఐ చలికంటి నరేష్ హెచ్చరించారు . పట్టణంలో నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న ద్విచక్ర వాహనాల ను గుర్తించేందుకు శనివారం రాత్రి స్పెషల్ డ్రైవ్ చేపట్టారు .ఈ దాడుల్లో16 ద్విచక్రవాహనాలు సీజ్ చేసి స్టేషన్ కు తరలించారు.ఈ సంధర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ డ్రైవింగ్ నిబంధనలు ఉల్లంఘించి అతివేగంగా వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేయనున్నట్లు తెలిపారు. వాహనం తోపాటు సరైన పత్రాలు ఉండాలన్నారు .వేసవి సెలవులు కావటంతో మైనర్లు ఇంట్లో చెప్పకుండా బైక్ లు బయటకు తీసి వాహనాలు నడిపే అవకాశం ఉందని, మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారి తల్లిదండ్రులు, వాహన యజమానుల పై కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకొనున్నట్లు తెలిపారు . వాహనదారులు ప్రతి వాహనానికి నంబర్ ప్లేట్ తప్పనిసరిగా ఉండాలని, హెల్మెట్ దరించి వాహనాలు నడపాలని నిబంధనలు పాటించాలని ఎస్ఐ సూచించారు.



# సూర్యదేవునికి గ్రామదేవతలకు ఘనంగా అర్చనలు, అభిషేకములు

**మేళ్ళచెరువు మే 24 ప్రభాతవార్త:** స్థానిక శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీస్వయంభూ శంభూ లింగేశ్వరస్వామి, శ్రీగోదాభూనీల శ్రీవెంక టేశ్వరస్వామి, శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణవెంకటేశ్వరస్వామి ఆలయాలలో ఆదివారం సంధర్భముగా శ్రీసూర్యదేవునికి అర్చనలు, అభిషేకములు, సూర్యనమస్కారములు, హోమములు, గోమాతకు విశేషపూజలు ఘనంగా జరిగాయి. ఆదివారం సంధర్భముగా గ్రామదేవతలు ముత్యాలమ్మ, అంకమ్మ, యల్లమ్మ, బంగారమ్మతల్లి దేవాలయాలలో అర్చనలు, కుంకుమపూజలు, హారతులు, వివిధ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, భాణుకిరణ్శర్మ, సాయిమహేశశర్మ, నర్సింహా చార్యులు, రంగబట్టరా చార్యులు, ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమా చార్యులు, వెంకటప్రసాదాచార్యులు, వాసుదేవాచార్యులు, బట్టర్ శేషుతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

**వీనవంక,ప్రభాత వార్త:**

వీణవంక మండలము లో నీ దేశాయి పల్లి గ్రామములోని బంజరు కుంటలో బుధవారం వంద మంది ఉపాధి కూలీల మట్టి తీత పనులు చేస్తున్నారు.ఎండ వేడి నుంచి కూలీలకు దాహార్తిని తగ్గించేందుకు ఆ గ్రామ సర్పంచ్ యార్ల శ్రీనివాస్ మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశాడు.దీంతో కూలీలు ఆనందం వ్యక్తం చేసినట్లు ఆయన తెలిపారు.




# గిరిజన హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులుగా శ్రీను నాయక్

**నేరేడుచర్ల మే 24 ప్రభాతవార్త**



జిల్లా గిరిజన హక్కుల పోరాట సమితి సూర్యాపేట జిల్లాఅధ్యక్షులుగా నేరేడుచర్ల కు చెందిన లావుడియా శీను నాయక్ ను నియమిస్తూ గిరిజన హక్కుల పోరాట సమితి వ్యవస్థపాక అధ్యక్షులు భూక్యా నాగేశ్వరరావు ఉత్తర్వులు జారీ చేశారు, శీను నాయక్ గతంలో మండల అధ్యక్షుడిగా పనిచేశారు, ఈ సందర్భంగా శీను నాయక్ మాట్లాడుతూ బడుగు బలహీన గిరిజన లంబాడా వర్గాల అభ్యున్నతికి వారి రాజ్యాంగభద్ధమైన హక్కుల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తానని అన్నారు తన నియమించిన గిరిజన హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బి నాగేశ్వరరావుకి, సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు

# వేసవి శిబిరంలో విద్యార్థులకు నృత్య శిక్షణ

**నేరేడుచర్ల మే 24 ప్రభాతవార్త**




నేరేడుచర్లలోని పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహిస్తున్నవేసవి శిబిరం లో ఆదివారం విద్యార్థులకు నృత్య శిక్షణ ఇచ్చారు, డాన్స్ మాస్టర్ రాజు ఇచ్చిననృత్య శిక్షణ లో విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా ఉల్లాసంగా నృత్యాలు చేశారు, ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు రాజు మాస్టర్ నేర్పించిన హుషారైన స్టెప్స్ ను అంతే హుషారుగా నేర్చుకున్నారని ఇట్టి నృత్య శిక్షణ విద్యార్థుల శారీరక మానసిక వికాసానికి ముఖ్యంగా గ్రాహణధారణసామర్థం పెంపొందు తుందన్నారు, డాన్స్ మాస్టర్ రాజు నేరేడుచర్లలో నృత్య శిక్షణ కేంద్ర నిర్వహణ ద్వారా విద్యార్థులను యువతను నృత్యంలో ప్రోత్సహించడం అభినంద నీయమన్నారు, అనంతరం రాజు మాస్టర్ ని ఘనంగా సన్మానించారు ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం జానకి రాములు ఎన్ నరసింహారావు కె వెంకటేశ్వరరావు లాల్ సాహెబ్ సరిత పాల్గొన్నారు

# పెంచిన పెట్రోల్, డిజిల్ ధరలను తగ్గించాలి

**మేళ్ళచేరువు మే 24 ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన మేళ్ళచెరువులో ఆదివారం జరిగిన సి.పి.యం. మండల స్థాయీ సమావేశము లో మండల కార్యదర్శి వట్టేపు సైదులు మాట్లాడుతూ ఇటీవల పెంచిన పెట్రోల్, డిజిల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేసారు. కేంద్రములో మోడి ప్రభుత్వము ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నదని దుయ్యబట్టారు. పెట్రోల్, డిజిల్, గ్యాస్ కొరతలేకుండా చూడాలని పుష్కలంగా సరఫరా అయ్యేవిధంగా చూడాలని కోరారు. పలు ప్రజాసమస్యలపై సుధీర్ఘముగా చర్చించారు. ఈ సమావేశములో బత్తుల సైదులు, గుండు సైదులు, లక్ష్మినారాయణ, ఆదినారాయణ, రాంబాబు, నరేశ్, అచ్యుతరావు, సీతయ్య, చిరంజీవితో పాటు పలువురు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో బియ్యం పంపిణీ చేసిన లైన్స్ క్లబ్ సభ్యులు

తిరుమలగిరి మే 24 ప్రభాతవార్త.

లయన్ మొగుళ్ళ గిరి గౌడ్ మమతల పెళ్లిరోజు సందర్భంగా ఆనందసదనం వృద్ధుల అనాధాశ్రమం కడవెంటి సీతారాంపురం వృద్ధాశ్రమము లో 20 మంది వృద్ధులకు 50 కేజీల బియ్యం ఒక నెలకు సరిపడా కిరాణా సరుకులు మరియు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ లయన్ గుండాల మురళీధర్ సెక్రటరీ రమేష్ నాయక్ మరియు కోశాధికారి లయన్ బొడ్డు సుందర్ అలాగే లయన్ జలగం రామచంద్రన్ గౌడ్ లయన్ పూర్ణ చంద్రశేఖర్ లయన్



చింతకింది మురళి లయన్ ఇమ్మడి వెంకటేశ్వర్లు , లయన్ పద్మా రెడ్డి, లయన్ గణేష్ , లయన్ లక్ష్మణ్ , లయన్ శ్రీనివాస్ లయన్ సురేష్ , లయన్ నాగ చారి గా తదితరులు పాల్గొన్నారు

## సూర్యాపేట వార్త

## ఆర్థిక సహాయం అందజేత



నూతనకల్... మే 24 ప్రభాతవార్త.

మండల పరిధిలోని యడవల్లి గ్రామానికి చెందిన దాసరోజు శివకోటయ్య చారి ఇటీవల మృతిచెందగా తుంగతుర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గాజుల తిరుమలరావు ఆధ్వర్యంలో మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఒక క్వింటా బియ్యాన్ని ఆదివారం ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జటంగి సరిత కృష్ణ , మాజీ సర్పంచ్ కొచ్చర్ల బాబు, మాజీ వార్డు సభ్యులు గాజుల ఉపేందర్, రైతు సమితి మాజీ కోఆర్డినేటర్ తూముల వెంకటేశ్వరరావు, కొరివి సైదులు, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు వెంకన్న, నాయకులు నెల్లుట్ల వీరస్వామి, కంది ప్రసాద్, బయ్య దేవయ్య, బంటు సంతు, బొడ్డు వెంకటేష్ ,ఏర్పుల రంగయ్య, గాజోని గంగయ్య, జటంగి శ్రీను, బొడ్డు సైదులు, గాజుల సుదర్శన్, బాలయ్య, యాదగిరి, బిక్షం, సైదులు, వీరయ్య, ప్రవీణ్, విజయ్ కుమార్, దుర్గయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# వెంపటి పంట పొలాల్లో అగ్ని జ్వాలలు

ద్విచక్ర వాహనం దగ్ధం

తుంగతుర్తి. మే 24. ప్రభాత వార్త





తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామ శివారులోని స్మశాన వాటిక సమీపంలోని పంట పొలాల్లో ఆదివారం భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఒక్కసారిగా చెలరేగిన మంటలు వేగంగా వ్యాపించి దాదాపు పది ఎకరాల మేర విస్తరించాయి. దీంతో రైతులు, గ్రామస్థులు భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న గ్రామ సర్పంచ్ తప్పట్ల ఎల్లయ్య, కార్యదర్శి వీరేందర్ వెంటనే అప్రమత్తమై అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. ఘటనాస్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది గ్రామస్థుల సహకారంతో తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. మంటలను ఆర్పే ప్రయత్నాల్లో ఓ ద్విచక్ర వాహనం పూర్తిగా దగ్ధమైంది. పక్కనే ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రానికి మంటలు వ్యాపించకపోవడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. లేదంటే ధాన్యం రాసులు వ్యవసాయ సామాగ్రి అగ్నికి ఆహుతయ్యే ప్రమాదం ఉండేదని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. అదృష్టవశాత్తు ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. అయితే అగ్ని ప్రమాదంతో పంట పొలాల్లో గడ్డి, ఎండిన అవశేషాలు కాలిపోవడంతో రైతులకు నష్టం వాటిల్లినట్లు సమాచారం. సంఘటనపై స్థానిక అధికారులు వివరాలు సేకరిస్తున్నారు

## సూర్యనారాయణ స్వామి క్షేత్రానికి పోటెత్తిన భక్తులు

జాజిరెడ్డిగూడెం, మే 24 (ప్రభాత వార్త):

తెలంగాణలోనే అతిపెద్ద సూర్యనారాయణ స్వామి క్షేత్రంగా పేరుగాంచిన అఖండ జ్యోతి స్వరూప శ్రీ సూర్యనారాయణ స్వామి క్షేత్రంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. తెల్లవారుజాము నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనానికి తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకం, అర్చన, అలంకరణ కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు మహా సౌరహోమం నిర్వహించగా భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర



వ్యవస్థాపకులు కాకులారపు రజిత, జనార్దన్ రెడ్డి, గణపురం నరేష్, అర్చకులు భీం పాండే తదితరులు పాల్గొన్నారు

## బొల్లంపల్లి శివారులో రోడ్డు ప్రమాదం యువకుడు మృతి

జాజిరెడ్డిగూడెం, మే 24 (ప్రభాత వార్త):



అర్వపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బొల్లంపల్లి గ్రామ శివారులో శనివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. మద్దిరాల గ్రామానికి చెందిన మేడుతుల యాకస్వామి (30) హైదరాబాద్‌లో బంధువులను ఆసుప్త్రిలో దింపి తన తమ్ముడి స్విఫ్ట్ కారు నంబర్ తిశి23 తిరి8439లో తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగి ంది. పోలీసుల వివరాల ప్రకారం ఉదయం సుమారు 4 గంటల సమయంలో టీఎస్27గి4779 నంబర్ గల టాటా బొలెరో వాహనం కోళ్లపారమ్ లోడ్‌తో ఎదురుగా అతి వేగంగా, నిర్లక్ష్యంగా రావడంతో స్విఫ్ట్ కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో యాకస్వామికి ఛాతీలో తీవ్ర అంతర్గత గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతునికి భార్య, ఒక పాప ఉన్నారు. ఘటనపై మృతుడి భార్య మేడుతుల అనూష ఫిర్యాదు మేరకు కొడకండ్ల మండలం, జనగాం జిల్లాకు చెందిన బొలెరో డ్రైవర్ ధరావత్ విజయ్ కుమార్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అర్వపల్లి ఎస్ఐ సైదులు తెలిపారు.

## రైతు పండించిన ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేయాలి

### రైతుల నుండి వసూలు చేస్తున్న అక్రమ వసూళ్లను అరికట్టాలిబిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి



సంస్థాన్ నారాయణపురం, మే 24 ప్రభాతవా

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులే ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ధాన్యం కొనుగోలను మరింత వేగవంతం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి డిమాండ్ చేశారు. సంస్థాన్ నారాయణపురం భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ గారి ఆధ్వర్యంలో ఆదివారం మండల పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తుంటే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ధాన్యం సేకరణలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు సుతిలి, గోనె బస్తాలు, హమాలి కూలీల డబ్బులను రైతులకు ఉచితంగా అందిస్తుంటే అట్టి డబ్బులను తెలంగాణ రైతాంగానికి అందించకుండా, తిరిగి రైతుల దగ్గర నుంచే క్వింటాలుకు రూ.40 చొప్పున హమాలి డబ్బులు వసూలు చేస్తూ, సుతిలి కూడా మీరే తెచ్చుకోవాలని రైతులకు చెప్పడం రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైతాంగాన్ని దగా చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు మంచినీరు టెంట్ లాంటి కనీస సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయకుండా రైతుల దగ్గర నుండి డబ్బులు వసూలు చేసుకుంటూ నిలువు దోపిడీకి పాల్పడుతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు అధికార యంత్రాంగంపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల తీరు వెంటనే మార్చుకోకపోతే రైతులతో కలిసి భారీ ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు దాసోజు వెంకటాచారి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర నరసింహ గౌడ్, చిమిర్యాల సర్పంచ్ ఉప్పల రమేష్ గౌడ్, ఉపసర్పంచులు బండమీది కిరణ్, ఎలిజాల శీను, మెరుగు సైదులు, మండల ఉపాధ్యక్షులు కట్కూరి లక్ష్మీ వెంకటేష్ గౌడ్, సుర్వి వెంకటేష్ గౌడ్, కార్యదర్శిలు కోడూరు బీరప్ప, నర్రి లక్ష్మీనరసింహ, పార్టీ సీనియర్ నాయకులు భూసా శీను, అంతటి సురేష్ గౌడ్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి కాట్కూరి శ్రీకాంత్ గౌడ్, మొగుదాల సురేష్ గౌడ్, మొగుదాల శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## . సువార్త మహాసభలు నిర్వహించడం మతవిద్వేషాలు రెచ్చగొట్టడమే

బిజెపి నేత దూడల

చౌటుప్పల్, మే 24(ప్రభాతవార్త



పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ బస్ స్టేషన్ ఖాళీ స్థలంలో ఎలాంటి అనుమతులు లేకుండా సువార్త మహాసభలు నిర్వహించడం మతవిద్వేషాలు రెచ్చగొట్టే విధానమేనని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూడెల బిక్షం గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహాసభలు నిర్వహించుకోవడానికి చర్చి స్థలాలు, స్కూల్ గ్రౌండ్‌లు ఉన్నప్పటికీ, కావాలనే ఆర్టీసీ స్థలాన్ని ఎంచుకోవడం వెనుక కొందరు బడా నాయకుల ప్రోత్సాహం ఉందని ఆరోపించారు. గతంలో రామాలయానికి స్థలం లేనందున సీతారాముల కళ్యాణాన్ని ఇదే స్థలంలో నిర్వహించామని, ఇప్పుడు దానికి పోటీగా ఇక్కడే సువార్త మహాసభల పేరిట టెంట్లు, సౌండ్, లైటింగ్ ఏర్పాటు చేసి మెజార్టీ ప్రజల భావోద్వేగాలను రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. ఈ విషయమై నార్కట్‌పల్లి ఆర్టీసీ డీఎం, నల్గొండ ఆర్ఎమ్‌లతో ఫోన్ ద్వారా మాట్లాడగా తాము ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని స్పష్టం చేశారని బిక్షం గౌడ్ తెలిపారు. అనుమతులు లేనప్పుడు ఈ సభలను ఎలా నిర్వహిస్తారని, రేపు ఇదే విధంగా అన్ని మతాల వారు ఎలాంటి అనుమతులు లేకుండా ఈ స్థలాన్ని వాడుకోవచ్చా అని ఆయన ప్రశ్నించారు. ప్రస్తుతం చౌటుప్పల్ పట్టణంలో రోడ్డు బ్రిడ్జి నిర్మాణం జరుగుతుండటంతో ప్రయాణికులు ఇప్పటికే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ తరుణంలో మహాసభలు నిర్వహిస్తే పరిస్థితి మరింత దారుణంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే, చౌటుప్పల్ మున్సిపాలిటీ రికార్డులలో లేని క్రైస్తవులు ఈ మహాసభలకు ఎక్కడి నుండి వస్తున్నారో అధికారులు గమనించాలని కోరారు. ఇతర ప్రాంతాల నుండి వచ్చే వారి వివరాలను సేకరించి, వారు ఒకవేళ చట్టవిరుద్ధంగా రిజర్వేషన్ ఫలాలు పొందుతుంటే వాటిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా పోలీస్, రెవెన్యూ, ఆర్టీసీ, ఎలక్ట్రిసిటీ, ఆర్అండ్‌బీ, మున్సిపల్ శాఖల అధికారులు స్పందించి, నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఈ సువార్త మహాసభలపై పునరాలోచించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దిండు భాస్కర్, కడారి ఐలయ్య, వంగాల రమాకాంత్, సప్పిడి లింగారెడ్డి, బక్కనగారి రోహిత్, పల్చం కిషోర్ తదితరులు ఉన్నారు




## అంకిరెడ్డిగూడెం లో వరి ధాన్యం నిల్వ గోదాము ప్రారంభం

చౌటుప్పల్, మే 24(ప్రభాతవార్త



మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు చౌటుప్పల్ మండలంలోని అంకిరెడ్డిగూడెం గ్రామంలో వరి ధాన్యం నిల్వ గోదామును మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనా రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య గౌడ్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నర్సింహా గౌడ్, గ్రామ సర్పంచ్ సుర్వి మల్లేష్ గౌడ్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, ఈడుదుల మస్తాన్ బాబు, మార్కెట్ డైరెక్టర్ గౌస్ ఖాన్, గ్రామ శాఖ అధ్యక్షులు బొమ్మని సాయి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ముదురుతున్న యాదగిరి గుట్ట దేవస్థానం
## వర్తక సంఘం దుకాణాల వివాదం

**.. ఈనెల 31లోపు టెండర్లు పిలవకపోతే భారీ ఉద్యమం :**

**దేవాలయ పరిరక్షణ సమితి హెచ్చరిక**

**వర్తక సంఘం దుకాణాలతో దేవస్థానానికి 30 కోట్ల గండి.**

**ఓట్ల కోసం రాజకీయం చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే**

యాదగిరిగుట్ట మే 24, (ప్రభాత వార్త ):



తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలోని వర్తక సంగం దుకాణాల వ్యవహారం ముదిరి పాకాన పడుతుంది. దుకాణాల టెండర్ల వ్యవహా రం మరోసారి వివాదాస్పదం గా మారింది. దేవస్థానం పరిధిలో ఉన్న 114 దుకాణాలను గతంలో కుదించి వర్తక సంఘం పేరిట కేవలం పది దుకాణాలుగా ఏర్పాటు చేసిన వ్యవహారంపై ఇప్పటికే అనేక విమర్శలు వెల్లువెత్తుతున్న నేపధ్యంలో ఇప్పుడు ఆ పది దుకాణాలకు సంబంధించిన టెండర్ గడువు ఈనెల 31తో ముగియనుండటంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. ఈ నేపథ్యంలో కొత్తగా టెండర్లు పిలవాలని యాదాద్రి దేవాలయ పరిరక్షణ సమితి తీవ్రంగా డిమాండ్ చేస్తోంది. అయితే గత ఇరవై సంవత్సరాలుగా ఈ దుకాణాలకు బహిరంగ టెండర్లు నిర్వహించకుండా కేవలం రెన్యువల్ పేరుతోనే కాలయాపన చేస్తూ వస్తున్నా రని సమితి ఆరోపిస్తోంది. ఈ విధానంతో దేవస్థానానికి దాదాపు 30 కోట్ల ఆదాయం నష్టం వాటిల్లడమే కాకుండా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు దూరమవుతు న్నాయని మండిపడుతోంది. దేవాలయ పరిరక్షణ సమితి నాయకుల మాటల్లో, ఒకప్పుడు 114 మంది వ్యాపారులకు ఉపాధి కల్పించిన దుకాణాలను కుదించి పది దుకాణాలుగా మార్చడం ద్వారా కొద్దిమందికే లాభం చేకూరేలా వ్యవస్థను మార్చేశారు. ఇప్పుడు కూడా అదే విధంగా రెన్యువల్ చేస్తే సామాన్య నిరుద్యోగులకు అవకాశాలు ఎక్కడి నుంచి వస్తాయి?" అని ప్రశ్నిస్తున్నా రు. కొత్తగా టెండర్లు పిలిస్తే స్థానిక యువత, చిన్న వ్యాపారులు, నిరుద్యోగులు పోటీ పడి దుకాణాలు దక్కించుకునే అవకాశం ఉంటుందని సమితి పేర్కొంటోంది. అంతేకాకుండా బహిరంగ వేలం నిర్వహిస్తే దేవస్థానానికి దాదాపు 30 కోట్ల రూపాయల వరకు అదనపు ఆదాయం వచ్చే అవకాశముందని వారు అంచనా వేస్తున్నారు. కేవలం సెల్‌ఫోన్ కౌంటర్ ద్వారా ఏటా రెండు కోట్లు ఆదాయం వస్తే పది దుకాణాలపై దేవస్థానానికి ఇంకెంత ఆదాయం వస్తుంది అంటూ దేవాలయ పరిరక్షణ సమితి ప్రశ్నిస్తోంది. ప్రస్తుతం కొనసాగు తున్న విధానం వల్ల కొందరు మాత్రమే లాభపడు తుండగా ఈ వ్యవహారాన్ని స్థానిక రాజకీయ నాయకులు ఓట్ల కోసం రాజకీయం చేస్తూ స్థానిక నిరుద్యో గులకు ఉపాధి అవకాశాలు లేకుండా చేస్తున్నారని ఆరోపిస్తు న్నారు. దీంతో దేవస్థానం మాత్రం కోట్ల రూపాయల ఆదాయాన్ని కోల్పోతోందని ఆరోపిస్తు న్నారు. ఇదిలా ఉండగా ఈ టెండర్ల వ్యవహారంలో స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకుని భర్తకు సంఘం దుకాణాలను టెండర్లు పిలవకుండా అడ్డుకుంటున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అలాగే కొత్త టెండర్లు పిలవకుండా రాజ కీయ ఒత్తిళ్లు తీసుకొస్తున్నారని దేవాలయ పరిరక్షణ సమితి బహిరంగంగానే ఆరోపిస్తోంది. అయితే ఈ ఆరోపణలపై అధికార వర్గాలు లేదా సంబంధిత ప్రజాప్ర తినిధుల నుంచి ఇప్పటివరకు స్పష్టమైన స్పందన రాకపోవడం గమనార్హం.గత నెల రోజులుగా ఈ అంశంపై దేవాలయ పరిరక్షణ సమితి వినూత్రమైన నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తోంది. ధర్నాలు, వినతిపత్రాలు, ర్యాలీలు నిర్వహిస్తూ దేవస్థానం అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ అధికారులు "నిమ్మకు నీరెత్తినట్లు" వ్యవహరిస్తు న్నారని సమితి నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల డిమాండ్లను పట్టించుకోకుండా మౌనం పాటించడం అనుమానాల కు తావిస్తోందని విమర్శిస్తు న్నారు. భక్తుల రద్దీ రోజురోజుకు పెరుగు తున్న యాదాద్రి వంటి ప్రముఖ క్షేత్రంలో దుకాణాల కేటాయింపులు పారదర్శ కంగా ఉండాల్సిన అవసరం ఉందని పలువురు భక్తులు కూడా అభిప్రాయపడు తున్నారు. దేవస్థానం ఆస్తులు ప్రజాస్వామ్య పద్ధతిలో, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించా ల్సిన బాధ్యత అధికారులపై ఉందని వారు పేర్కొంటు న్నారు. ఇక ఈనెల 31తో ప్రస్తుత టెండర్ గడువు ముగియ నున్న నేపథ్యంలో అప్పటివరకు కొత్త టెండర్ల ప్రక్రియ ప్రారంభించక పోతే పెద్ద ఎత్తున ఉద్యమానికి దిగుతామని యాదాద్రి దేవాలయ పరిరక్షణ సమితి హెచ్చరిస్తోంది. అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టి ప్రభుత్వం దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్తామని సమితి నేతలు స్పష్టం చేస్తున్నారు. దీంతో యాదాద్రి దేవస్థానంలో దుకాణాల టెండర్ల వ్యవహారం రాబోయే రోజుల్లో మరింత రాజకీయ, సామాజిక ప్రాధాన్యత సంతరించుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మోటకొండూర్, మే 24, ప్రభాతవార్త:



15 ఏళ్ల క్రితం విడిపోయిన స్నేహాలు మాత్రం మళ్లీ ఒకే చోట కలిశాయి. మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో ఆదివారం మానసా విద్యా మందిర్ ఉన్నత పాఠశాలకు చెందిన 201011 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం అత్యంత కోలాహలంగా, భావోద్వేగాల మధ్య జరిగింది. మొదటగా బ్యాచ్ లో రోడ్డు ప్రమాదంలో మరణించిన మిత్రులు కంది శశిధర్ రెడ్డి, రావుల నాగరాజు ల చిత్రపటాలకు పులమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మౌనం పాటించారు. అనంతరం నాటి ఉపాధ్యాయులు విద్యార్థులంత కలిసి జ్యోతి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమం ప్రారంభించారు.15 సంవత్సరాల సుదీర్ఘ కాలం తర్వాత క్లాస్‌మేట్స్ అందరూ ఒకే వేదికపైకి రావడంతో స్కూల్ రోజులు మళ్లీ కళ్లముందు కదలాడాయి.ఎవరి జీవితాల్లో వాళ్లు ఉద్యోగాలు, వ్యాపారాలు, పెళ్లిళ్లతో బిజీగా ఉండి, సమాజంలో రకరకాల హోదాల్లో ఉన్నప్పటికీ. ఇక్కడ మాత్రం అవన్నీ పక్కన పెట్టేశారు. మళ్లీ పాత రోజుల్లోకి వెళ్లిపోయి ఒకరినొకరు పేరు పేరునా పిలుచుకుం టూ.. ఆనాటి అల్లరి పనులు, జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను స్మరించుకుంటూ, ఈ స్నేహం జీవితాంతం ఇలాగే కొనసాగాలని మిత్రులందరూ ఒకరికొకరు హత్తుకుని ప్రతినబూనారు. గత జ్ఞాపకాలు నెమరువేసుకుంటూ, ఏరా,చిన్న పిల్లలు గా మారిపోయి, జ్ఞాపకాల గుర్తుల కోసం సెల్ఫీలు దిగుతూ రోజంతా ఎంతో ఆనందంగా గడిపారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నిమ్మ శేఖర్ రెడ్డి, సినియర్ ఉపాధ్యాయులు సామ భూపాల్ రెడ్డి,బిఎంఆర్ఎస్ అధినేత బొప్పిడి మల్లారెడ్డి,కరస్పాండ్ రాఘవేందర్ రెడ్డి ,ఎండీ మధార్, వెంకటేశం, సంతోష్,ఆనంద్, లత,నిర్మల, పూర్వ విద్యార్థులు రమేష్ రెడ్డి,లింగ స్వామి, గుర్రాల నాగరాజు, సతీష్,ఫయాజ్, సాయి, భగవాన్ రెడ్డి, నవీన్,పవన్,మధు, శశి, శ్రీకాంత్,లత,కల్యాణి, శ్రీలత,సోని, అఖిల, సౌజన్య,మోనిక,శ్రీలత, తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోళ్లను ఆలస్యం చేయొద్దు

ఉమ్మడి నల్లగొండ జిల్లా

డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి



**చిట్యాల రూరల్, మే 24, ప్రభాతవార్త :** యాసంగి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ ఆలస్యం చేయకుండా, వేగవంతంగా పూర్తి చేయాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్, గుండ్రాంపల్లి పీఏసీఎస్ పర్సన్ ఇంచార్జ్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి సూచించారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆదివారం సందర్శించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ, పలు రికార్డులు, కేంద్రంలో విక్రయించేందుకు రైతులు తీసుకొచ్చి పోసిన ధాన్యం రాసులను పరిశీలించారు. రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందన్నారు. రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసే దిశగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ధాన్యం తరలింపు ప్రక్రియకు అవసరమైన లారీలను ముందుగానే సిద్ధం చేసుకోవాలన్నారు. ధాన్యాన్ని వేగంగా తూకం వేసి మిల్లులకు తరలించి, వెంటనే అన్లోడింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు ధాన్యం విక్రయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా చూడాలని, కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, నీడ, టార్పాలిన్ వంటి కనీస సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సీఈవో దంటిక రాజ మల్లయ్యకు సూచించారు. ధాన్యం విక్రయించిన రైతులకు చెల్లింపులు సకాలంలో జరుగుతున్నాయని తెలిపారు. ఈకార్యక్రమంలో దోర్నాల రామచంద్రం, చెరుకు రామలింగం, ఫైళ్ల రాకేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# హాలియాలో పోలీసుల విస్తృత వాహనాల తనిఖీ

హాలియా ప్రభాతవార్త మే 24





నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ ఆదేశాల మేరకు మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు పర్యవేక్షణ లో హాలియా పట్టణంలో ఆదివారం పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీ నిర్వహించారు కార్యక్రమంలో హాలియా సీఐ సతీష్ రెడ్డి. సాయి ప్రశాంత్ పాల్గొన్నారు ఈ సందర్భంగా నిబంధనలు ఉల్లంఘించిన 12 నెంబర్ ప్లేట్ లేని వాహనాలను స్వాధీనం చేసుకొని సంబంధిత వాహనదారులపై చలానాలు విధించారు అలాగే హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం త్రిపుల్ రైడింగ్ డ్రంక్ అండ్ డ్రైవ్ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం వాహన పత్రాలు లేకపోవడం అతి వేగంగా వాహనాలు నడపడం వంటి ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన పై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు ప్రజలు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి హెల్మెట్ ధరించి సరైన పత్రాలతో వాహనాలు నడపాలని రోడ్డు భద్రతకు సహకరించాలని పోలీసులు సూచించారు

# రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం



ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం



**చిట్యాల రూరల్, మే 24, ప్రభాతవార్త :** ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతుల పక్షపాతేనని, రైతులు పండించిన ప్రతి గింజనూ మద్దతు ధరతో కొనుగోలు చేస్తామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలంలోని ఉరుమడ్ల, పెద్దకాపర్తి, గుండ్రాంపల్లి, సుంకేనపల్లి గ్రామాల్లో పీఏసీఎస్, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించి, కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చిన రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విప్, ఎమ్మెల్యే వేముల మాట్లాడుతూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాల ప్రకారం వెంటనే కొనుగోలు చేసి, ఆలస్యం లేకుండా మిల్లులకు తరలించేలా అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, టార్పాలిన్లు, హమాలీల సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతులు ధాన్యం అమ్మకాల విషయంలో ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం రైతులకు పూర్తి భరోసా కల్పిస్తోందన్నారు. ప్రస్తుతం కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యాన్ని వచ్చే రెండు రోజుల్లో పూర్తిగా కొనుగోలు చేసి తరలించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత, ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ నర్ర వినోద మోహన్ రెడ్డి, సర్పంచులు ఫోరమ్ అధ్యక్షుడు కాటం వెంకటేశం, తహసీల్దార్ ఎం. విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ, ఉరుమడ్ల సర్పంచ్ సాగర్ల భానుశ్రీ భిక్షం, సుంకేనపల్లి సర్పంచ్ ఆవుల సునీత యాదయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, ఉప సర్పంచులు ఆకుల కృష్ణ, ఉయ్యాల నరేష్ గౌడ్, కొసనం శేఖర్ రెడ్డి, ఓర్సు సైదులు, సీఈవోలు దంటిక రాజమల్లయ్య, రాజిరెడ్డి, నాయకులు పోకల దేవదాసు, గుండెబోయిన సైదులు, పోలగోని స్వామి, నమ్ముల విజయ్ కుమార్, బండ అంజయ్య, నీలకంఠం లింగ స్వామి, పట్ల జనార్ధన్, దోర్నాల రామచంద్రం, చెరుకు స్వామి, గోపగోని లింగస్వామి, చెరుకు రామలింగం, కుంభం భాషయ్య, గోపగోని నర్సింహ, యాకారి లింగస్వామి, యాకారి మత్స్యగిరి, మారగోని అంజయ్య, కాసర్ల రాజు, జవాజి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# దాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి






జిల్లా కలెక్టర్ బోర్థడే హేమంత్ సహదేవరావు.

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,మే 24:** జిల్లాలోని వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాలతో పంటలు తడవకుండా కొనుగోలు ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ బోర్థడే హేమంత్ సహదేవరావు అన్నారు.ఆదివారం ఖమ్మం కలెక్టరేట్ నుంచి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, హైదరాబాదు నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు పలువురు మంత్రులు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లో ప్యాడీ ప్రొక్యూర్మెంట్, ఈ నెల 25 నుంచి నిర్వహించే ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక (మహిళా సంక్షేమ కార్యక్రమాలు) అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పది రోజుల్లోగా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. గోదాముల కొరత, లారీలు, హమాలీల సమస్యలు ఉన్న చోట వెంటనే పరిష్కరించాలని తెలిపారు. రైతులకు కనీస మద్దతు ధర చెల్లింపులు వేగంగా అందేలా ట్యాబ్ ఎంట్రీలు, డేటా అప్డేషన్ను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆదివారాల్లో కూడా చెల్లింపుల ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు.స్వతంత్ర భారతదేశంలో ఇప్పటి వరకు ఏ రాష్ట్రం కొనుగోలు చేయనంతగా ఈ సీజన్లో రికార్డు స్థాయిలో ధాన్యాన్ని తెలంగాణ రాష్ట్రంలోని రైతుల నుంచి కొనుగోలు చేయడమే కాక వారికి రూ.45 వేల కోట్లకు పైగా డబ్బులు చెల్లించడం జరుగుతుందన్నారు. వ్యవసాయ క్షేత్రాల్లో పంటల అవశేషాలను కాల్చడం ద్వారా వాతావరణం కలుషితం కావడమే కాక నేల సారవంతత కోల్పోతుందని దీనిపై అన్ని జిల్లాల కలెక్టర్లు సంబంధిత రైతులకు అవగాహన కలిగించాలన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్లో భాగంగా ఈనెల 25వ తేదీ నుంచి నిర్వహించే మహిళా సంక్షేమ వారోత్సవాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించి విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. అనంతరం రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి దాన కిషోర్ లతో కలిసి 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 25 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించనున్న మహిళా సంక్షేమ వారంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామ, మండల స్థాయిలో ఇందిరా మహిళా శక్తి భవనాలు, అంగన్వాడీ కేంద్రాల శంకుస్థాపన, మహిళల భద్రత, పోష్ చట్టంపై అవగాహన కల్పించడం, సోలార్ పవర్ ప్లాంట్ల స్థాపన, మహిళ మండల సమాఖ్య ప్రత్యేక సాధారణ కార్యవర్గ సమావేశాల నిర్వహణ, ఉల్లాస్ కార్యక్రమం, అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై కార్యక్రమాలు నిర్వహించ వలసి ఉంటుందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి ములుగు జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ బోర్థడే హేమంత్ సహదేవరావు, ఎస్ పి సుధీర్ రామ్ నాథ్ కేకన్ తో కలిసి హాజ రయ్యారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధి కారులతో మాట్లాడుతూ అకాల వర్షాలతో ధాన్యం తడవకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద కూడా రైతులు వేచి ఉండే పరిస్థితులు ఉండకూడదన్నారు. మహిళా సంక్షేమ వారోత్స వాలను విజయవంతం చేసేందుకు ప్రభుత్వం నిర్దేశించిన కార్య క్రమాలను సజావుగా నిర్వహించాలని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొ న్నారు. ఈ సమావేశంలో డి ఎం సివిల్ సప్లయ్ కృష్ణవేణి, డి డబ్ల్యూ ఓ ప్రేమ లత, సి పి ఓ ప్రకాష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కో ఆప్షన్ పదవులు... దక్కేది ఎవరికో...?



## ఆ ఇద్దరి మధ్య నిశ్శబ్ద పోరు..

### ఇంకా భర్తీ కానీ కో ఆప్షన్ పదవులు.

### రాష్ట్రంలోనే అత్యధిక అప్లికేషన్లు.

### రహస్య సమావేశాలతో

### పదవుల కోసం ఆశావహుల పాట్లు..

### .. ఓటింగ్ నిర్వహించే నిబంధన పై చర్చ...

కోదాడ, మే 24, ప్రభాతవార్త :

కోదాడ మున్సిపల్ కోఆప్షన్ పదవుల కోసం అధికార కాంగ్రెస్ పార్టీలో నిశ్శబ్ద పోరు కొనసాగుతుంది. మున్సిపాలిటీ పాలకవర్గం అధికారం చేపట్టిన రెండు నెలల్లోపు వీటిని నింపాల్సి ఉంటుంది. మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీకి అవకాశం దక్కని, ఎన్నికల సమయంలో కష్టపడిన మైనార్టీలకు కో ఆప్షన్ పదవులు ఇస్తామని అధికార పక్షం హామీ ఇచ్చింది. కాగా మున్సిపల్ ఎన్నికల్లో కోదాడ మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేయడంతో, కో ఆప్షన్ పదవి కోసం ఆశావాహుల సంఖ్య భారీగా పెరిగిపోయింది. మున్సిపల్ చట్టం 2019 ప్రకారం.....తెలంగాణ మున్సిపల్ చట్టం 2019 ప్రకారం కో ఆప్షన్ సభ్యులను ఎన్నుకుంటారు. వీరు కౌన్సిలర్ తో సమాన హోదాను కలిగి ఉంటారు. గౌరవ వేతనంతో పాటు ఇతర ప్రోత్సాహకాలు వీరికి అందుతాయి. చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల్లో మాత్రం వీరికి ఓటు హక్కు ఉండదు. కోఆప్షన్ సభ్యుల ఎంపిక 45 రోజుల్లోపు మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేకంగా నోటిఫికేషన్ విడుదల చేసేందుకు కసరత్తు చేస్తారు. అర్హులైన అభ్యర్థుల నుంచి నామినేషన్లను స్వీకరిస్తారు. ఎక్కువ మంది పోటీలో ఉంటే కౌన్సిలర్లతో ఓటింగ్ నిర్వహించే నిబంధన ఉంది. మున్సిపాలిటీ పాలకవర్గం ఉన్నంతవరకు వీరు పదవుల్లో కొనసాగుతారు. వరసగా మూడు సమావేశాలు హాజరు కాకపోతే వారి సభ్యత్వం రద్దవుతుంది. కాగా కోదాడ మున్సిపాలిటీలో నోటిఫికేషన్ వెలువడి, నామినేషన్ల ప్రక్రియ పూర్తయింది. కోదాడ మున్సిపల్ పరిధిలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపాలిటీల కన్నా కోదాడలోని అత్యధికంగా 57 మంది ఆశావాలు దరఖాస్తు చేసుకున్నారు. ముస్లిం మైనార్టీ కోటాలో ఉన్న ఒక్క పదవి కోసం 17 మంది, క్రిస్టియన్ మైనార్టీ కోటాలో ఉన్న ఒక్క కోఆప్షన్ పదవికి మరో 17 మంది దరఖాస్తు చేసుకున్నారు. మాజీ ప్రజాప్రతినిధులు, పరిపాలన అనుభవం ఉన్న వారి కోటాలో రెండు స్థానాలకు దరఖాస్తు చేసుకున్నారు. దీంతో కో ఆప్షన్ సభ్యులను భర్తీ చేయడం అధికార పక్షానికి తలనొప్పిగా మారింది. ఓటింగ్ నిర్వహించే నిబంధన పై చర్చ..... తెలంగాణ మున్సిపల్ చట్టం 2019 ప్రకారం కో ఆప్షన్ సభ్యుల నియామకంలో ఎక్కువ మంది పోటీలో ఉండి, ఏకగ్రీవం కానట్లయితే కౌన్సిల్లో కౌన్సిలర్లతో ఓటింగ్ నిర్వహించే నిబంధన ఉంది. కాగా మున్సిపాలిటీలో కోఆప్షన్ పదవులను ఆశిస్తున్న వ్యక్తులు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. అధిష్టానం మాత్రం ఎంపిక విషయంలో ఆశావాహుల పనితీరు, ప్రవర్తన తదితర అంశాలను పరిగణన లోటు తీసుకుని నిర్ణయించనున్నట్లు సమాచారం. దీనికి తోడు ఆశావాహులు ఇటీవల బాధ్యతలను చేపట్టిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లను కలిసి, అవకాశం కోసం ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. మున్సిపల్ కౌన్సిలర్లతో ముందస్తుగా మంతనాలు జరుపుతూ ఏకగ్రీవం కాకపోతే, ఒకవేళ ఓటింగ్ జరిగే పరిస్థితి ఉంటే తమకు మద్దతు పలకాల్సిందిగా కౌన్సిలర్లను అభ్యర్థిస్తున్నారు. దీనిలో భాగంగా ఒక మాజీ కౌన్సిలర్ భర్త ఈ మధ్యకాలంలో కొద్దిమంది కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీలో కీలకంగా వ్యవహరించే వ్యక్తులు కొద్దిమందితో గోవా ట్రిప్ కు వెళ్లి అక్కడ నుండి ఆశావాహులు, మరికొద్ది మందితో మంతనాలు జరిపినట్లు పట్టణంలో చర్చ జరుగుతుంది. ఆ ఇద్దరి మధ్య నిశ్శబ్దపోరు... మున్సిపల్ ఎన్నికల పోరులో చైర్మన్ పదవి కోసం కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచులు ఎర్నేని వెంకటరత్నం బాబు, పారా సీతయ్య లు చివరి వరకు ఉత్కంఠ భరితంగా పోటీపడ్డారు. అధిష్టానం ఒక స్పష్టమైన హామీ ఇవ్వడంతో చైర్మన్ పదవి ఎర్నేని వెంకటరత్నం బాబు సతీమణి కుసుమ కుమారికి వరించింది. ఈ నేపథ్యంలో మాజీ ప్రజాప్రతినిధుల కోటాలో కోదాడ మాజీ సర్పంచ్లు ఎర్నేని బాబు, పారా సీతయ్య ఇద్దరు తమకు కోఆప్షన్ అవకాశం కల్పించాలని గట్టిగా కోరుతున్నారు. ప్రస్తుతం ఎర్నేనిబాబు సతీమణి కుసుమ కుమారి మున్సిపల్ చైర్పర్సన్ గా ఉన్నారు. ఆమెకు మున్సిపల్ సమావేశాల్లో సహకారం అందించాలంటే తాను మున్సిపల్ సమావేశాల్లో పాల్గొవాలని అందుకు తనకు కో ఆప్షన్ పదవి ఇవ్వాలని ఎర్నేని బాబు కోరుతున్నారు. మున్సిపల్ చైర్పర్సన్ పదవిని చెరిసగం కాలం అని చెప్పారని , రెండున్నర సంవత్సరాల తర్వాత తన సతీమణి కి చైర్మన్ పదవి ఇస్తామని ఒప్పందం జరిగినందున తనకు కూడా కో ఆప్షన్ పదవి కావాలని పార సీతయ్య గట్టిగా పట్టుపడుతున్నారు. కాగా భారీ సంఖ్యలో ఆశావహులు ఉండడంతో పదవులకు నాయకులను ఎంపిక చేయడంలో మంత్రి, స్థానిక ఎమ్మెల్యే ఆచి తూచి వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. కో ఆప్షన్ సభ్యుల ఎంపికలో మున్సిపల్ పరిధిలోని కౌన్సిలర్లు, ఆశావాలు పనితీరు పట్ల ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పార్టీ క్యాడర్ నుండి అభిప్రాయాలను సేకరిస్తున్నట్లు సమాచారం. ఏదేమైనాప్పటికీ కో ఆప్షన్ సభ్యుల ఎంపిక పై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆశావాహులు, నేతలు కోరుతున్నారు.

# మాస్టిన్ కులస్తులు ఐక్యంగా తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

## మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్

మునగాల, మే 24, ప్రభాతవార్త :



మాస్టిన్ కులస్తులు ఐక్యంగా తమ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నిర్వహించిన మాస్టిన్ కులస్తుల ఐక్యవేదిక బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఉప కులాల వర్గీకరణ జరిగినప్పటికీ కుల ధృవీకరణ పత్రంలో మాస్టిన్ కుల సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యనుపరిష్కరించడం లో పాలక ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని పథకాలలో మాస్టింన్ కుల లబ్ధిదారులకు సరైన లబ్ధి చేకూర్చట్లేదు అని, ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో ప్రత్యేక కేటాయింపు చేయాలని అన్నారు. వివక్షతకు గురిఅవుతు, ఆర్థికంగా ఇబ్బంది పడుతు, ఆదరణ కరువై సహకారం కోసం ఎదురుచూస్తున్న మాస్టిన్ కులాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకొని వారికి ప్రభుత్వ పథకాల కేటాయింపులలో సమానత్వం కల్పించాలని కోరారు . బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మాస్టిన్ కులాన్ని అన్ని విధాలుగా ఆదుకున్నదని గత ప్రభుత్వంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మాస్టిన్ కులానికి అన్ని విధాల సహకరించామని కోదాడ పట్టణంలో సాలార్జంగ్ పేట, అంబేద్కర్ కాలనీలలో సభలు ఏర్పాటు చేసి ప్రత్యేకంగా ఇండ్ల స్థలాల కేటాయింపు చేశామని తెలిపారు .ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని పథకాలలో అన్ని కులాల వారిగానే మాస్టిన్ కులానికి సమానత్వాన్ని కల్పించామని తెలియజేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎస్సీ కుల జాబితాలో మాస్టిన్ కులాన్ని చేర్చే విధంగా పోరాడతానని తెలియజేశారు, ఈ కార్యక్రమం లో మునగాలపిఎసిఎస్ చైర్మన్ కందిబండసత్యానారాయణ, మాస్టిన్ సంఘం రాష్ట్ర నాయకులు నాగెల్లి నరసయ్య, బి రమేష్, నాగెల్లి కృష్ణయ్య, నాగిలి పెంటయ్య, దర్శనం శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక పారాయ్నణ....

... రాజాపేట మే 24 ప్రభాతవార్త

శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శనివారం రాత్రి జై శ్రీమన్నారాయణ భక్త బృందం సామూహిక సహస్ర పారాయణం చేపట్టారు. విష్ణు, లలిత సహస్ర పారాయణం హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆలయంలోని దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు చేసి గోత్రనామార్చన చేశారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగింది. నంగునూరు జగదాంబ, బిర్రు భాగ్యలక్ష్మి, పెంట రజిత, పుష్పలత, చామకూర అరుణ తదితరులు ఉన్నారు.

## వడదెబ్బతో కామిటికారి వెంకటేష్ మృతి

ఆలేరు మే 24 ప్రభాతవార్త



: ఆలేరు పట్టణ కేంద్రం నికి చెందిన కామిటీకారి వెంకటేష్(47), అలియాస్ చిన్న ఆదివారం వడదెబ్బకారణంగా మృతి చెందాడు.వెంకటేష్ ఒక ప్రైవేటు షాప్ లో పనిచేసేవాడు.మృతునికి భార్య రేఖ,కుమారుడు లోకేష్)(8),కూతురు ఐశ్వర్య(6) లు ఉన్నారుఖిపేద కుటుంబానికి చెందిన వెంకటేష్ అలియాస్ చిన్న మృతి వారి కుటుంబాన్ని మరింత పేదరికంలోకి నె ట్టింది. కుటుంబ పెద్ద అయినా వెంకటేష్ మరణించడంతో ఆ కుటుంబం దిక్కులేని పరిస్థితుల్లోకి మారింది. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వంతో పాటు ఎమ్మెల్యే ఐలయ్య ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## భక్తులతో నిండిన యాదగిరి కొండ

యాదగిరిగుట్ట, మే24,(ప్రభాతవార్త ):





యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనర సింహస్వామి దేవస్థానంలో ఆదివారం సెలవు దినం పురస్కరించుకొని భక్తుల రద్దీ విపరీతంగా పెరిగి యాదగిరి కొండ భక్తుల జాతరను తలపించింది. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు గర్భాలయం, క్యూలైన్లు, ప్రత్యేక దర్శనం లైన్లు,ప్రసాద విక్రయశాల క్యూలైన్లు, తదితర క్యూలైన్లన్నీ భక్తులతో నిండి బయటకు దారితీసాయి.ఆలయ పరిసరాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. దీంతో ఎక్కడ చూసినా భక్తుల కోలాహలమే కొండపైన కనిపించింది. స్వామివారి పుష్కరిణిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. సెలవు దినం పురస్కరించుకొని భక్తులు ఉదయం నుంచి క్యూలైన్లలో భక్తులు నిలుచు న్నారు. స్వామివారి దర్శ నానికి సుమారు నాలుగు గంటల సమయం పట్టిందని భక్తులు తెలిపారు. స్వామి అమ్మవార్లను సుమారు 45 వేల మంది భక్తులు దర్శించు కున్నట్లు దేవస్థానం అధికారులు తెలిపారు. సత్యనారా యణ వ్రత మండపం కళ్యా ణకట్ట విష్ణు





పుష్కరిణి తది తర ప్రాంతాలన్నీ భక్తులతో నిండిపోయాయి. వాహనాల ను నిలిపే పార్కింగ్ లో ఖాళీ స్థలం లేక వాహనాలతో పూర్తిగా నిండిపోయింది. కొండపైకి వెళ్లే చెక్ పోస్ట్ వద్ద వాహనాలు కిలోమీటర్ వరకు నిలిచి ఉన్నాయి.

### భక్తుల ఇబ్బందులు :

కొండపైన ఎండ వేడిమికి చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు మంచినీరు దొరకక అల్లాడిపోయారు. భక్తులు నిలుచునే క్యూ కాంప్లెక్స్ లో క్యూలైన్లలో మంచినీళ్లు దొరకక భక్తులు చిన్నారులు, వృద్ధులు చాలా ఇబ్బందులు పడ్డారు.అలాగే కొండపైన గల నిత్య దీపారాధనలో భక్తులకు ఒక్కో దీపాన్ని



వంద రూపా యలకు అమ్ముతూ భక్తులను నిలువునా దోపిడీకి గురి చేస్తున్నారని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వృద్ధులను చిన్నారు లను తరలించ డానికి ఉపయోగపడే బ్యాటరీ వాహనాలలో వృద్ధులను కాకుండా మిగతా వారిని ఎక్కించుకొని తరలిస్తు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రసాద విక్రయాశాల లో సాయంత్రం వేళ టికెట్టు లేకుండా ప్రసాదాలు నమ్ము తున్నారని భక్తులు ఆరోపించారు.